
www.vishalabharati.com
epaper.vishalabharati.com

ఆదివారం,
18 జూన్, హైదరాబాద్

సంపుటి:1, సంచిక: 238

# విశాల భారతి

తెలుగు దినపత్రిక




## బెడిసికొట్టిన కేసీఆర్ వ్యూహం

ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతిపక్ష నేతలు బైట ఉంటే ఇబ్బంది అని భావించి అధికార పార్టీలోకి ఆహ్వానించారు. వారిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ద్వితీయశ్రేణి నాయకులు కూడా ఉన్నారు. పదవులు ఆశిస్తున్న వారందరిలో కొందరికి కార్పొరేషన్ చైర్మన్‌గిరీలు అప్పగించారు. కొంతమంది మందికి మండలిలో స్థానం కల్పించారు. ఇంకా చాలామంది ఆ జాబితాలో ఉన్నారు. వీరికి తోడు ఉద్యమకాలం నుంచి కేసీఆర్ వెంట నడిచిన అనేకమంది ఉన్నారు. అలాంటి వారందరికీ కేసీఆరే ఒక సందర్భంలో చెప్పినట్టు పెళ్లికి, పిండానికి ఒకే మంత్రం అన్నట్టు విభజన చట్టం ప్రకారం నియోజకవర్గాలు పెరుగుతాయని చెప్పారు. నియోజకవర్గాల పెంపు అంశం తొమ్మిదేళ్లుగా అమల్లోకి రాలేదు. కేంద్రం కూడా 2026 వరకు యథాతథ స్థితే కొనసాగుతుందని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్లు ఆశిస్తున్న ఆశావహుల్లో ఆందోళన మొదలైంది. గత ఎన్నికల్లో 88 సీట్లు గెలువడం, మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా చేరడం, కాంగ్రెస్ పార్టీ నుంచి 12 మంది ఫిరాయించడంతో అధికార పార్టీ సంఖ్యా బలం 100 దాటింది. దీంతో అసంతృప్త నేతలు కూడా ధిక్కార స్వరం వినిపించే అవకాశం లేకుండా పోయింది.

# బీఆర్ఎస్‌లో అసమ్మతి సెగలు..!

## రాజకీయ పార్టీల్లో నేతలు హడావుడి

- బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాకులు
- కాంగ్రెస్, బీజేపీల వైపు చూస్తున్న నేతలు
- దేశ్ కి నేతాకు సొంత రాష్ట్రంలోనే ప్రతికూలతలు
- ప్రజలు నమ్మకాలను నిలబెట్టని కేసీఆర్ సర్కార్
- అధికార పార్టీలో టికెట్ కోసం పెరుగుతున్న ఆశావహులు
- వలస నేతలు, ఉద్యమ నేతల మధ్య గట్టి పోటీ
- తండ్రికొడుకుల మధ్య దూరాన్ని పెంచుతున్న సీట్ల రచ్చ

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో మరికొన్ని నెల్లలో ఎన్నికలు నగారా మోగనున్నది. అప్పుడే రాజకీయ పార్టీల్లో నేతలు హడావుడి ప్రారంభమైంది. అన్ని రాజకీయ పార్టీల్లో ఆసక్తికర పరిణామాలు జరుగుతున్నాయి. ప్రధాన పార్టీలు ఎత్తులకు పై ఎత్తు వేస్తుండటంతో ఆరు నెలల ముందుగానే రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ముఖ్యంగా అధికార బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ చేరిపోగా.. తాజాగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి కూడా కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి సిద్ధమైనట్టు సమాచారం. ఆయన ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో తనదే గెలుపు అని ప్రకటించారు. దానికి అనుగుణంగానే ఆయన అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది.

### సొంత రాష్ట్రంలోనే ప్రతికూలతలు

జాతీయ రాజకీయాలపై దృష్టి సారించి ఇతర రాష్ట్రాల్లో పార్టీ నిర్మాణం, చేరికలను ప్రోత్సహిస్తున్న కేసీఆర్‌కు సొంత రాష్ట్రంలోనే ప్రతికూలతలు ఎదురవుతున్నాయి. మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల నుంచి నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్న

మిగతా 2 లో..

## తెలంగాణ వర్సిటీ

# వీసీ రవీందర్ గుప్తా అరెస్ట్..

### రూ. 50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వీసీ

### ఏసీబీ అధికార ప్రకటన

హైదరాబాద్ విశాలభారతి : తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ రవీందర్ గుప్తాను అరెస్ట్ చేసినట్లు ఏసీబీ ప్రకటించింది. అనంతరం ఆయనను హైదరాబాద్‌లోని ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపింది. నిజామాబాద్ జిల్లా భీంగల్‌లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రవీందర్ గుప్తా రూ.50 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో నిర్వాహకులు ఆయనకు లంచం ఇస్తుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆ వెంటనే వీసీ నివాసంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గత కొన్నిరోజులుగా తెలంగాణ యూనివర్సిటీ వివాదాలకు కేంద్రంగా వున్న సంగతి తెలిసిందే. వర్సిటీ రిజిస్ట్రార్ నియామకానికి సంబంధించి పాల కమండలి, రవీందర్ గుప్తా మధ్య విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇదిలావుండగా.. బుధవారం తెలంగాణ వర్సిటీలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది, విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహించిన సంగతి తెలిసిందే. వేతనాలు కోరుతూ సిబ్బంది, ఆహారం లేక తాము పస్తులుండాల్సి వస్తోందని విద్యార్థు



లు నిరసనకు దిగారు. సమస్యలను పరిష్కరించకుంటే రాజీనామా చేయాలని వారు వీసీని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కొందరు వర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌లోని పూలకుండీలను ధ్వంసం చేశారు. దీనికి తోడు వీసీపై అనేక ఆరోపణలు రావడంతో ప్రభుత్వం విచారణ చేయించినట్లుగా తెలుస్తోంది.



# లవ్ జిహాద్ ఇస్లాం మతాన్నే అప్రతిష్టపాలు చేస్తున్నది

## బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు

**విశాల భారతి స్టేట్ బ్యూరో :** లవ్ జిహాద్‌పై యోగా గురువు రాందేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మత మార్పిళ్లు, లవ్ జిహాద్ వంటి సున్నితమైన అంశాలపై ఆయన అభిప్రాయాలు తెలిపారు. మత మార్పిడి గురించి మీ అభిప్రాయం ఏమిటీ? అని రాందేవ్‌ను ప్రశ్నించగా.. మత మార్పిడి మంచి విషయం కాదని అన్నారు. ఏ నాగరిక సమాజంలోనైనా ప్రజలు వారి ఆలోచనలను మార్చుకోవచ్చు, జీవితాలను మార్చుకోవచ్చు, జీవన ప్రమాణాలను మెరుగపరుచుకోవచ్చు అని వివరించారు. వీటిని మనం అర్థం చేసుకోగలమని చెప్పారు. కానీ, మోసపూరితంగా, బలవంతంగా, కుట్ర పన్ని లేదా రాజకీయ ఎజెండా కోసం మత మార్పిళ్లకు పాల్పడటం కచ్చితంగా తప్పు అని అన్నారు. లవ్ జిహాద్ పైనా అభిప్రాయాన్ని

మిగతా 2 లో..




# వరంగల్‌కు పూర్వ వైభవం

- 33 వేల ఉద్యోగాలు కల్పిస్తాం
- ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్
- టెక్స్‌టైల్ పార్కుకు భూమిలిచ్చిన రైతులకు కృతజ్ఞతలు

2 లో



# టిడిపికి భూమిని కేటాయించాలి

- సీఎం కేసీఆర్ కి లేఖ రాసిన కాసాని జ్ఞానేశ్వర్.

**హైదరాబాద్,విశాల భారతి:**

బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన విధంగానే తెలుగు దేశం పార్టీకి సైతం సెంటర్ ఫర్ ఎక్సెలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ భవన నిర్మాణానికి కోకాపేటలో 11 ఎకరాల భూమిని కేటాయించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కాసాని జ్ఞానేశ్వర్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మాత్రమే రాజకీయ కార్యకలాపాలు సాగించడం లేదని అన్ని పార్టీలు రాజకీయ కార్యకలాపాలు నడుస్తున్నాయని తెలిపారు. కనుక ఇతర పార్టీలకు

మిగతా 2 లో..

# హరగోపాల్‌పై కేసు ఎత్తివేత

- గతంలో ఉపా కేసు నమోదు చేసిన విమర్శలు
- ప్రజాసంఘాల నుంచి తీవ్ర విమర్శలు
- కేసు ఎత్తేయాలంటూ డీజీపీని ఆదేశించిన సీఎం కేసీర్



**విశాలభారతి, హైదరాబాద్:**

పౌర హక్కుల నేత, ప్రొఫెసర్ హరగోపాల్‌పై పెట్టిన ఉపా కేసు పోలీసులు ఎత్తివేశారు. హరగోపాల్‌తో పాటు మరో ఆరుగురిపై పెట్టిన కేసులను ఎత్తేయాలంటూ సీఎం కేసీఆర్ డీజీపీ అంజనీకుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ములుగు ఎస్పీ కీలక ప్రకటన చేశారు. పద్మజాషా, అడ్వకేట్ రఘునాథ్, గడ్డం లక్ష్మణ్, గుంటి రవీంద్రలపై ఉపా కేసులు ఎత్తివేసినట్లు వెల్లడించారు. అంతకుముందు ప్రొఫెసర్ హరగోపాల్ సహా ఇతరులపై పెట్టిన ఉపా కేసులు ఎత్తివేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ అంజనీకుమార్‌కు ఆదేశాలు

మిగతా 2 లో..

# కేటీఆర్ ఓ జులాయి

## ఫిలిం ఇండస్ట్రీలో ఆయనకు కావాల్సింది వాళ్లే

### నర్సింగరావుకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం దారుణం

### అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

### దశాబ్ది దగా పేరుతో ఈ నెల 22న నిరసనలు

### టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ - విశాలభారతి**


:కేటీఆర్ ఒక పరిపక్వత లేని, బాధ్యత లేని, జులాయి మంత్రని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం గాంధీ భవన్ మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి మంత్రి కేటీఆర్‌కు సినిమా ఇండస్ట్రీతో ఉన్న సంబంధాల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమా ఇండస్ట్రీలో కేటీఆర్ ఎవరికి ప్రాధాన్యం ఇస్తారో అందరికి తెలుసునని ఆయన సైటైర్లు వేశారు. తెలంగాణ సంస్కృతిని మా భూమి సినిమా ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన దర్శకులు బి. నర్సింగరావుకు మంత్రి కేటీఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. తెలంగాణ కవులు, కళాకారులను మంత్రి కేటీఆర్ అవమానిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో కేసీఆర్ రాష్ట్ర ప్రజలు మోసం చేస్తున్నారని అన్నారు.

గాంధీ భవన్‌లో టీ.కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను రేవంత్ రెడ్డి మీడియాకు తెలిపారు. రాబోయే ఐదు నెలల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళా గర్జనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దశాబ్ది దగా పేరుతో ఈ నెల 22న నిరసనలు చేపట్టనున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ రోజున రావణాసురుడి గెటప్‌లో కేసీఆర్ ఫోటోకి పది తలలు పెట్టి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తామని ఆయన తెలిపారు. మరోవైపు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పాదయాత్ర ఖమ్మంలో



ముగుస్తుందని.. ఈ సందర్భంగా జాతీయ నాయకులతో సభ నిర్వహిస్తామని రేవంత్ రెడ్డి

మిగతా 2 లో..



# బీఆర్ఎస్‌లో అసమ్మతి సెగలు..!

మొదటిపేజీ తరువాయి

సమయంలోనే ఇక్కడ పార్టీలో అసమ్మతి స్వరాలు, గ్రూపు రాజకీయాలతో అనేక నియోజకవర్గాల్లో అధికార పార్టీకి సొంతపార్టీ నేతలే సవాల్ చేసే పరిస్థితులు నెలకొన్నాయి.

**అన్నింటా అన్యాయమే**

తెలంగాణ వచ్చాక ప్రజలు బీఆర్ఎస్ ను అశీర్వదించారు. ఉద్యమ నేతగా కేసీఆర్ ను నమ్మారు. నీరు, నియామకాలు, నిధుల విషయంలో పోరాడి సాధిస్తానని, తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తానని ఊదరగొట్టాడు. కానీ 9 ఏండ్లు అవుతున్నా ఆ దిశగా సాగుతున్న ఆశలు ఎప్పుడో ఆవిరి అయ్యాయి. నిధులు పేరుతో 5 లక్షల కోట్లు అప్పులు చేశాడు. నియామకాలు పేరు చెప్పి పేపర్లు అమ్ముకున్నరు. నీరు పేరుతో ప్రాజెక్టులు చేపట్టి.. ప్రపంచంలో ఎవరూ కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు ఆలోచన కూడా చేయలేదని గప్పాలు కొట్టి.. వేల కోట్లను వెనకేసుకున్నారు. సకాలంలో వర్షాలు పడి నిండిన చెరువుల పుణ్యామని రాష్ట్రంలో సాగు పండుగలా సాగుతుంది. అదంతా తన ఘనతే అంటూ సీఎం చంకలు గుద్దుకుంటున్నారు.

**యువరాజు దూకుడు**

**ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయాల వల్ల కూడా అధికార పార్టీలో ముసలానికి కారణమౌతున్నాయని యువరాజు భావిస్తున్నారట. గులాబీ చెప్పకున్నా.. కొందరికి కేటీఆర్ సీటు అభయం ఇవ్వడం కూడా తండ్రికొడుకుల మధ్య దూరం పెరుగుతుందని చెబుతోంది. రాబోయే రోజుల్లో గులాబీ పార్టీ వీడే వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఆశలు వమ్ముకావడం ఖాయం.**

**పెరిగిన ఆశావహుల సంఖ్య**

రాష్ట్రంలోని అనేక నియోజకవర్గాల్లో అధికార పార్టీలోనే టికెట్ కోసం పోటీ పడే వారి సంఖ్య పెరిగిపోయింది. ఒక్కో స్థానం నుంచి ఇద్దరు, ముగ్గురు సీట్ కోసం క్యూలో ఉన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నకొద్దీ నేతలు ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. ఇప్పటికే నిర్మల్ జల్లాలో శ్రీహరి రావు లాంటి వాళ్లు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పగా.. బీఆర్ఎస్‌లో అసమ్మతి గళాన్ని వినిపించి వేటు గురైన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులు హస్తం గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో మాజీ డిప్యూటీ సీఎంలు కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్యల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్నది. కేటీఆర్ రాజయ్యకు సీటు హామీ ఇవ్వడంపై కడియం గుర్రుగా ఉన్నట్లు సమాచారం.

**అసంతృప్తిలో ఉద్యమకారులు**

పోరాటాలు, ఉద్యమాలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రతిపక్ష నేతలు, ప్రజాసంఘాల నేతలు ప్రశ్నించకూడదు.. నిరసన తెలుపకూడదు అని విపక్షాల నేతలను కేసీఆర్ బుట్టలో వేసుకున్నారు. నయానో భయానో వారిని తన దారికి తెచ్చుకున్నారు. గులాబీ కండువాలు కప్పి కొందరిని పార్టీలో ఆహ్వానించగా.. మరికొందరికి మాముళ్లు పంపుతూ ఆయా పార్టీలోనే కోవర్టులుగా పెట్టారు. ఇలా పార్టీలోకి వచ్చిన వారికి తొలుత నాయకుల స్థాయిని బట్టి మంచి పదవులే కట్టబెట్టినా పార్టీ కేడర్ నుంచి వ్యతిరేకత రావడంతో కొందరిని లూప్ లైన్ లోకి నెట్టారు. చైర్మన్ పదవులతో సరిపెట్టారు. దీంతో వారిలో తీవ్ర అసంతృప్తి నెలకొన్నది. అధికార పార్టీలో ముందునుంచి ఉన్న ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని, డబ్బులున్న నేతలకే అందలాలు దక్కుతున్నాయని కొందరు నేతలు బహిరంగంగానే వాపోతున్నారు.

# లవ్ జిహాద్ ఇస్లాం మతాన్నే అప్రతిష్టపాలు చేస్తున్నది

మొదటిపేజీ తరువాయి

అడగ్గా.. మతం గురించి తాను ఒక విషయం చెబుతానని అన్నారు. స్వధర్మ నిష్ట, పర ధర్మ సహిష్ణుత అని చెప్పారు. స్వధర్మం గురించి నిష్టగా ఉండాలని, ఇతర ధర్మాలను గౌరవించాలని వివరించారు. లవ్ జిహాద్ దేశమంతటా జరుగుతున్నదని అన్నారు. ఇది వాస్తవం అని తెలిపారు. లవ్ జిహాద్‌లకు పాల్పడుతున్న వారు ఇస్లాంను, ముస్లిం సమాజాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారని అన్నారు. అందుకే ముస్లింలు ఈ లవ్ జిహాదీలను వ్యతిరేకించాలని కోరారు. అసలు ఇస్లాంలో లవ్ జిహాద్ అనేదే లేదని తనతో అన్నారని వివరించారు.

# వరంగల్‌కు పూర్వ వైభవం

**విశాలభారతి -వరంగల్:**

ఉమ్మడి వరంగల్ జిల్లాకు మరిన్ని పరిశ్రమలు తీసుకురావడం ద్వారా పూర్వ వైభవం తీసుకొస్తామని తెలంగాణ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. వరంగల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న టెక్స్‌టైల్ పార్కుకు కేటీఆర్ శంకుస్థాపన చేశారు. 261 ఎకరాల్లో రూ.900 కోట్లతో టెక్స్‌టైల్ పార్కు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. యంగ్ వన్ కంపెనీ టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేయనుంది. భూమిపూజ అనంతనం కేటీఆర్ మాట్లాడుతూ కాకతీయ టెక్స్‌టైల్ పార్కుకు భూములిచ్చిన రైతులకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. "వరంగల్‌కు పూర్వ వైభవం తీసుకొస్తాం. పట్టుపట్టి మరీ వరంగల్‌లో కాకతీయ టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్నాం. నైపుణ్యం ఉన్న నేతన్నలు ఉన్నారు కాబట్టే వరంగల్‌కు మంచి పేరు వచ్చింది. వరంగల్ జిల్లాలో నాణ్యమైన పత్తి పండుతోంది. గణేశా కంపెనీ ఇప్పటికే రూ.600 కోట్ల పెట్టుబడి పెట్టింది. గణేశా కంపెనీలో వెయ్యి మందికి ఉద్యోగాలు వచ్చాయి. యంగ్ వన్ కంపెనీలో మొత్తంగా 11 పరిశ్రమలు వస్తాయి. తద్వారా వేల ఉద్యోగాలు వస్తాయి. ఇక్కడ నిర్మించే పరిశ్రమల్లో 99 శాతం ఉద్యోగాలు స్థానికులకే వస్తాయి. మేడిన్ వరంగల్ దుస్తులు అనేక దేశాలకు వెళ్తాయి. యంగ్ వన్ కంపెనీ కొరియాలో పెద్ద పరిశ్రమ. తెలంగాణలో ఏం జరుగుతుందో ప్రపంచానికి తెలియాలి. మన దేశంలో వ్యవసాయ, టెక్స్‌టైల్ రంగంలో విస్తృత అవకాశాలున్నాయి. టెక్స్‌టైల్ రంగంలో మనకంటే బంగ్లాదేశ్, శ్రీలంక ముందున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే మేల్కొని పీఎం మిత్ర పథకం తీసుకొచ్చింది. వరంగల్ జిల్లాలో రానున్న 3 కంపెనీల ద్వారా 33 వేల ఉద్యోగాలు వస్తాయి. చల్లా ధర్మారెడ్డి చొరవ వల్లే కాకతీయ టెక్స్‌టైల్ పార్కు వచ్చింది. పరకాలలో ధర్మారెడ్డిపై పోటీ చేయాలంటే భయపడుతున్నారు. నియోజకవర్గాలు మార్చుకొని మరీ వేరేచోటుకు వెళ్లిపోతున్నారన్నారు.

# హరగోపాల్‌పై కేసు ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి

ఇచ్చారు. డీజీపీ ఆదేశాలతో పోలీసులు వీరిపై నమోదు చేసిన ఉపా కేసులు ఎత్తివేశారు. ఈ విషయాన్ని ములుగు ఎస్పీ శనివారం రాత్రి వెల్లడించారు.పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్‌పై దేశద్రోహం కేసు నమోదు తెలంగాణలో సంచలనంగా మారింది. ఉపా చట్టం (Unlawful Activities (Prevention) Act) 2022 కింద గత ఏడాది ఆగస్టులో 19న ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు ఫైల్ అయింది. ఇదే కాక ఆయుధాల చట్టం, సెక్షన్ 10 కింద కేసులు నమోదు అయ్యాయి. హరగోపాల్‌తో పాటు 152 మంది ఉద్యమకారులు, మేధావులు ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా ఉన్నారు.

**ఉపా కేసులపై ప్రొఫెసర్ ఏమన్నారంటే..**

రాజద్రోహం, దేశద్రోహం లాంటి కేసులు పెట్టవద్దని సుప్రీం కోర్టు గతంలోనే తీర్పు ఇచ్చిందన్నారు. కనుక ప్రభుత్వం పెట్టిన ఈ కేసు నిలబడదని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. మావోయిస్టులకు తమ మద్దతు ఎందుకు ఉంటుందని, వాళ్లు తమ లాంటి వాళ్ల మీద ఆధారపడరని అన్నారు. అసలు వాళ్ల ఉద్యమం వేరు అని అన్నారు. 152 మందిపైనా ఏదో ఒక కేసు పెట్టడం విషాద పరిణామం అని అన్నారు. బాధ్యతరాహిత్యంగా కేసులు పెడుతున్నారని చెప్పారు. నిజాయితీపరులపైనా.. ఆఖరికి చనిపోయిన వారిపై కూడా కేసులు పెట్టారని కీలక వ్యాఖ్యలు చేశారు.

ప్రొఫెసర్ హరగోపాల్, పద్మజాషా లాంటి వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఎం. రాఘవాచారి ఇటీవల డిమాండ్ చేశారు. మరోవైపు విద్యా మేధావులను ఇరికించడం వెనుక కుట్ర ఉందని, కేసు వివరాలను బహిర్గత పర్చాలని విద్యా సంఘాలు డిమాండ్ చేయడం తెలిసిందే.

**అభియోగాలు ఇవీ..**

**ప్రొఫెసర్ హరగోపాల్ మావోయిస్టులకు సహాయసహకారాలు అందిస్తున్నారని, బీరెల్లి కుట్రలో ఆయన భాగం అయ్యారని, పైగా నిషేధిత మావోయిస్టుల పుస్తకాల్లో ఆయన పేరు ఉందనే అభియోగాలు నమోదు అయ్యాయి. ఇంకా మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు పుల్లూరు ప్రసాదరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, ఆయుధాల ద్వారా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడం, ప్రభుత్వాన్ని కూలదోయడం, పార్టీకి నిధులు సమకూర్చుకోవడం, అమాయక యువకులను మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్ చేసుకోవడం వంటి పనులు చేసినట్లు పోలీసులు అభియోగాలు నమోదు చేశారు. నిందితులుగా ఉన్న వారిలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ముంబై హైకోర్టు జడ్జిగా పనిచేసిన సురేశ్ (జస్టిస్ సురేశ్ ఎఫ్ఐఆర్ నమోదయ్యేనాటికే చనిపోయారు) ప్రొఫెసర్ పద్మజా షా, హైకోర్టు సీనియర్ న్యాయవాది వీ రఘునాథ్, చిక్కుడు ప్రభాకర్ తదితరుల పేర్లు ఉన్నాయి.**



# టిడిపికి భూమిని కేటాయించాలి

మొదటిపేజీ తరువాయి

సైతం బిఆర్ఎస్ పార్టీకి కేటాయించిన విధంగానే సత్వర స్థలాలు కేటాయించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 33 జిల్లాల్లో గజం 100 రూపాయలు చొప్పున బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన స్థలాలను తెలుగుదేశం పార్టీకి సైతం ఇవ్వాల్సిందని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే జిల్లాలలో పార్టీ ఆఫీసుల నిర్మాణం కోసం తెలుగుదేశం పార్టీ ఆయా కలెక్టర్లకు దరఖాస్తు చేసిందని తెలిపారు. కానీ ఇంతవరకు ఒక్కచోట కూడా స్థలం కేటాయించలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు స్థలం కేటాయించినప్పుడు ఇతర పార్టీలకు స్థలాలు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. హైదరాబాద్ నగరంలో రెండు చోట్ల రాష్ట్రంలో 36 జిల్లాల్లో బిఆర్ఎస్ పార్టీకి స్థలాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నప్పుడు రాష్ట్రంలోని మరే పార్టీకి సెంట్ స్థలం కూడా కేటాయించకపోవడం పక్షపాత వైఖరితో కూడుకుందన్నారు. ప్రభుత్వం అన్ని పార్టీలను సమాదృష్టితో చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# కేటీఆర్ ఓ జులాయి

మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పరిపాలన కుప్పకూలిందని.. బీసీ కేటగిరీలో వున్న అన్ని కులాలు, ఉప కులాలకు లక్ష రూపాయల పథకం అమలు చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మోడీ నాకు మిత్రుడు, ఇద్దరం కలిసి ఆలోచనలు పంచుకుంటామని కేసీఆర్ చెప్పారని రేవంత్ దుయ్యబట్టారు. ఢిల్లీలో బీజేపీ, హైదరాబాద్‌లో కేసీఆర్ వుండాలని ఇద్దరూ నిర్ణయించుకున్నారని టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ , కేసీఆర్ వ్యాఖ్యలతో వాళ్లిద్దరూ ఒక్కటేనని స్పష్టత వచ్చిందన్నారు. ధరణిని, బీఆర్ఎస్ పథకాలను కొనసాగిస్తామని చెప్పడం ఎందుకు.. కేసీఆర్‌నే కొనసాగిస్తామని బండి సంజయ్ చెప్పాల్సిందని రేవంత్ ఎద్దేవా చేశారు. దేశానికి హైదరాబాద్ రెండో రాజధాని చేయాలంటూ మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు చేసిన వ్యాఖ్యలపైనా రేవంత్ రెడ్డి స్పందించారు. ఇది అంత ఆషామాషీ కాదని, దీనిపై పార్టీలో అందరితో కలిసి చర్చిస్తామన్నారు. హైదరాబాద్ దేశానికి రెండో రాజధాని అయితే ఆదాయం కేంద్రానికి పోతుందని.. అప్పుడు తెలంగాణ చేతిలో చిప్ప మిగులుతుందని రేవంత్ వ్యాఖ్యానించారు.




సోషల్ మీడియా కార్యాలయం

## ప్రారంభించిన మంత్రి కేటీఆర్

**వరంగల్ విశాలభారతి :** ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యాలయాన్ని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శనివారం ప్రారంభించారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కేటిఆర్ హన్మకొండ హంటర్ రోడ్డులో బీఆర్ఎస్ యువనాయకుడు అరూరి విశాల్ నూతనంగా ఏర్పాటుచేసిన సోషల్ మీడియా కార్యాలయం ప్రారంభించారు. మంత్రి కేటిఆర్ వెంట పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ లు కలిసి కార్యాలయం ప్రారంభించారు. రాష్ట్రంలో మొట్టమొదటి సోషల్ మీడియా జిల్లా కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన అరూరి విశాల్ ను మంత్రి కేటీఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై నిఘా వేయడం పత్రికా స్వేచ్ఛకు విఘాతం

- **పత్రికా స్వేచ్ఛకు ప్రముఖుల డిమాండ్**
- **137 మంది జర్నలిస్టుల సంతకాలు..**



**విశాల భారతి స్టేట్ బ్యూరో :**

మీడియాపై నిఘా వేయడాన్ని సామాజిక, సాంస్కృతిక, సాహిత్య , మీడియా రంగాలకు చెందిన ప్రముఖులు ఖండించారు. ఇది ప్రజాస్వామిక విలువలకు, పాత్రికేయ స్వేచ్ఛకు విఘాతం అని విమర్శించారు. కథనాలు రాసిన పాత్రికేయులను విచారణ కోసం పోలీసు స్టేషన్‌కు రావాలని ఒత్తిడి చేయడం సబబు కాదని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయా రంగాల్లోని 137 మంది ప్రముఖులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. కేరళ మినరల్స్, మెటల్స్ లిమిటెడ్‌లో అవినీతిని వీరు ఎత్తిచూపారని తెలిపారు. కేరళ మంత్రులు, అధికార సీపీఎం నేతలు పోలీసు చర్యలను సమర్థించడం పౌర సమాజాన్ని కలతలో ముంచిందని వారు తెలిపారు. జర్నలిస్టులపై దర్యాప్తు ఏజెన్సీలను కేంద్ర ప్రభుత్వం ప్రయోగించడాన్ని తప్పుపట్టిన వారే నేడు అదే ముప్పును పాత్రికేయులు కలిగించడం దారుణం అని వాపోయారు. భారత్‌లో ప్రభుత్వం, కార్పొరేట్ మీడియా ఔట్‌లెట్లు వాటికవిగా పాత్రికేయ స్వేచ్ఛను పలుమార్గాల్లో అడ్డుకుంటున్నాయని విమర్శించారు. గ్లోబల్ మీడియా ఫ్రీడమ్ ఇండెక్స్‌లో భారత ర్యాంకు 180 దేశాల్లో 161వ స్థానానికి పడిపోయిందని వివరించారు. పాత్రికేయ స్వేచ్ఛ ప్రజాస్వామిక సమాజానికి, రాజ్యాంగ బద్ధ పౌర హక్కులకు ఆవశ్యకం కావడం ఈ జర్నలిస్టుల పట్ల తమను మాట్లాడేలా చేస్తున్నదని వివరించారు. ఇందుకోసమే సుప్రీంకోర్టు తరుచూ పాత్రికేయ స్వేచ్ఛ ప్రాథమిక హక్కు అయినటువంటి భావ ప్రకటన స్వేచ్ఛలోనే ఇమిడి ఉంటుందని పలు రూలింగ్స్‌లో తెలిపిందని పేర్కొన్నారు. మీడియా ప్రొఫెషనల్స్ వారి న్యూస్ సోర్స్‌ను వెల్లడించాలని ఒత్తిడి చేయరాదని కూడా అందులో ఉంటుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ పాలకులు నియంతృత్వ పాలనా పోకడలనే రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పాలకులు పాటిస్తుండటం విచారకరం అని ఆ ప్రకటనలో వివరించారు. ఈ పాత్రికేయులపై పోలీసుల చర్యలను వెంటనే ఆపాలని, అందుకు కేరళ పౌర సమాజం కూడా నిరసనలు చేయాలని పిలుపు ఇచ్చారు.



# కేటీఆర్ పర్యటన.. ఎర్రబెల్లి హౌస్ అరెస్ట్

**వరంగల్ - విశాలభారతి :**

మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటన సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారిని మిల్స్ కాలనీ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ కెసిఆర్ అధికారం చేపట్టిన నాటినుండి నేటి వరకు ఓరుగల్లు చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. పైగా నిరుపేదలకు ఇస్తానన్నటువంటి డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇవ్వకుండా, దళిత బంధు కేవలం తమ పార్టీ కార్యకర్తలకు ఇస్తూ, ఇన్నర్ రింగ్ రోడ్డు కోసమని భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం ఇవ్వకుండా నేడు శంకుస్థాపన చేయడానికి వస్తున్న కేటీఆర్ ఇదేనా మీ అభివృద్ధి? అని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడమేనా నీ విధానాలా? ఓరుగల్లు అభివృద్ధి అని మీరు చెప్పే మీ మాటలు, నీటి మీద రాతలు ఒక్కటే అన్నారు. ఓరుగల్లు ప్రజలు ఛీ కొడుతున్న ప్రతిసారి ఇలా ఓరుగల్లుకు రావడానికి కాస్తైనా మీకు సిగ్గుండలి. అధికార పార్టీ స్థానిక నాయకులకు ఎలాగో ప్రజల మీద గౌరవం లేదు, ప్రజల భూములు లాక్కొని వారికి నష్టపరిహారం ఇవ్వకపోతే మానసికంగా ఆరోగ్యం క్షీణించి చనిపోయిన బాధితులను కనీసం పరామర్శించింది లేదు. అలాంటివి నియం తలు మీరు, ప్రజల కడుపులు కొట్టి అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.



ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులపై పెట్టిన

# ఉపా, రాజద్రోహం కేసులను ఎత్తివేయాలి.

- **సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్.**




**హైదరాబాద్ విశాలభారతి :** ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులపై పెట్టిన ఉపా, రాజ ద్రోహం కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నిరసన తెలియజేశారు.బ్రిటిష్ కాలంలో తెచ్చిన ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య జెవి చలపతిరావు లు మాట్లాడుతూ... రాజద్రోహం, ఉపా చట్టాలను నేటికీ కొనసాగించడం సిగ్గుచేటు అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ హక్కుల ఉద్యమంలో పనిచేస్తున్నారని, ప్రజల వైపు ఉండి మాట్లాడడం ప్రశ్నించడం తట్టుకోలేని రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తప్పుడు కేసులను బనాయించిందని అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ పై పెట్టిన కేసుతో రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ చర్యలు పరాకాష్టకు చేరినవన్నారు. అంతేకాకుండా ప్రజా ఉద్యమాలలో పౌర ప్రజాస్వామ్యకు హక్కుల కోసం పనిచేస్తున్న 152 మందిని ఈ కేసులో ఇరికించడం శోచనీయమన్నారు. అక్రమ అరెస్టులు జైలతో ప్రజా ఉద్యమాలను కెసిఆర్ ప్రభుత్వం నియంత్రించలేవని, అంతకు అంతా ఉద్యమాలు ఉవ్వెత్తున లేస్తాయని అన్నారు.వెంటనే ఈ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.



## మృతుని బంధువులు ఆర్థిక సహాయం

**నల్గొండ - విశాలభారతి** :నల్లగొండ మండలం పారేపల్లిగూడెం గ్రామానికి చెందిన సింగపంగ పార్వతమ్మ అనారోగ్యంతో మరణించారు.విషయ తెల్సుకున్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ కే ఎస్ ఫౌండేషన్ ఛైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమంలో పక్కిర్ క్రిష్ణా రెడ్డి రసమళ్ళ నాగరాజు మేడబోయిన వినేష్ కిరణ్ కుడుతాల మామిళ్ళ జానీ సింగపంగ మారయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



## నాల పనులు త్వరగ పూర్తి చేయాలి.

**ముషీరాబాద్ - విశాలభారతి:** చేపట్టిన నాలా పనులను త్వరగా పూర్తి చేయాలని బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చాతిరి పార్థసారథి కోరారు. శనివారం స్థానిక బిజెపి నాయకులు కాలకోట అరుణ్ కుమార్, జైపాల్ రెడ్డి, స్థానిక ప్రజలతో కలిసి బృందావన్ కాలనీ, సంజయ్ నగర్, శ్రీ రామ్ నగర్, కమాన్ గల్లి ప్రాంతాలను పార్థసారథి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్లకుంట మార్కెట్ రోడ్ లో చేపట్టిన నాలా పనులు నత్తనడకన నడుస్తున్నాయని, త్వరగా పూర్తిచేయాలని కోరారు. సంవత్సరం కాలంగా కొనసాగుతున్న పనుల వలన దుకాణదారులతోపాటు స్థానిక ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నాలా పనులతో రోడ్డు తవ్వడంతో డ్రైనేజ్ వ్యవస్థతోపాటు మంచినీటి పైప్లైన్లు దెబ్బతింటున్నాయని దీనితో ఇండ్లలోకి వచ్చే మంచినీరు రావడంలేదని మరికొన్ని ప్రాంతాల్లో లో ప్రెషర్ తో మంచినీళ్లు రావడంతో గంటల కొద్దీ సమయం వృధాతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా నాలా పనుల పైన ప్రభుత్వం అధికారులు దృష్టి సారించి తొందర్లో పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేణు, బాబు, సతీష్, కేశవ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకి లక్ష రూపాయల రుణమాఫీ చేయాలి

**చిట్యాల- విశాలభారతి :**

ప్రభుత్వం ప్రకటించిన రైతుల రుణమాఫీ ఒకేసారి చేసి, రైతాంగంను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాలలో శనివారం నాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ చేయాలి అని కోరారు. ప్రభుత్వం ఇచ్చే సహాయం వడ్డీలకే సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విడతలవారిగా కాకుండా ఒకేసారి రుణమాఫీ తో పాటు రైతుల నాలుగు సంవత్సరాల వడ్డీ భారం మొత్తం ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు.అనంతరం తహాశీల్దార్ జె శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మాజీ జడ్ పి టీ సీ మెంబర్ పామనుగుళ్ళ అచ్చాలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు నారబోయిన శ్రీనివాస్ లు, శీలా రాజయ్య, రైతు సంఘం మండల నాయకులు లడే రాములు, మెట్టు నర్సింహా, సుర్కంటి బుచ్చిరెడ్డి, నెలికంటి నర్సింహా,గునగంటి కృష్ణయ్య, పెర్కా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.




# హస్తం ఫుల్ యాక్టివ్ ... నిత్యం చేరికలు

- **నిత్యం చేరికలు**
- **బిజీగా మారిన గాంధీ భవన్**
- **ఢిల్లీలోనూ తెలంగాణ కాంగ్రెస్ పైనే చర్చలు**
- **బీజేపీ గ్రాఫ్ డౌన్?**
- **త్వరలో మరింతమంది కాంగ్రెస్ గూటికి..**



**విశాలభారతి - హైదరాబాద్:** ఇటీవల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఫుల్ యాక్టివ్ అయ్యింది. గతంలో ఎన్నడూలేని విధంగా హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో హడావుడి కనిపిస్తోంది. మరోవైపు అధిష్ఠానం కూడా తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నిత్యం గాంధీ భవన్ లో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో చాలా మంది లీడర్లు హస్తం గూటికి చేరుకుంటున్నారు. రాష్ట్రంలో బీజేపీ కంటే కాంగ్రెస్ పార్టీయే దూకుడుగా ముందుకు సాగుతోంది. త్వరలో మరి కొందరు సీనియర్ నేతలు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. కర్ణాటక ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. బీజేపీ స్పీడ్ తగ్గితే... కాంగ్రెస్ దూకుడు పెరిగింది. రాష్ట్ర స్థాయిలో బీఆర్ఎస్ స్వరం కూడా మారింది. ఇలా గత కొన్ని రోజులుగా తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇదొక్కటి అనే కాదు.. గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ టార్గెట్ గా కేసీఆర్ విమర్శలు చేస్తున్నారు. ధరణిని తీసివేస్తామన్న కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిస్తున్నారు. మొన్నటి వరకు బీజేపీ ధోరణి, బీజేపీ లీడర్లపై విరుచుకుపడే బీఆర్ఎస్ నేతలు కూడా... ఇప్పుడు డైవర్షన్ తీసుకుని కాంగ్రెస్ పార్టీపైనే ప్రధానంగా దృష్టి పెడుతున్నారు. దీనికి గల కారణం ఏంటంటే... కర్ణాటకలో విజయంతో తెలంగాణ కాంగ్రెస్ లో జోష్ వచ్చింది. బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఉన్న నాయకుల్ని చేర్చుకోవంలో కాంగ్రెస్ పార్టీ సక్సెస్ అవుతోంది. ఈ తరుణంలో బలమైన క్యాడర్ లేని బీజేపీ కంటే.. కాంగ్రెస్ తోనే ఎక్కువ ప్రమాదమని బీఆర్ఎస్ గుర్తించినట్లుంది. అందుకే కాంగ్రెస్ పై అస్త్రాలు ఎక్కుపెడుతోంది.

తెలంగాణ కాంగ్రెస్ లో సరికొత్త జోష్ వచ్చింది. డీకే శివకుమార్ సిద్ధరామయ్యల స్పూర్తితో సీనియర్ లీడర్లు అంతా కలిసి పని చేస్తున్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అలా లీడర్లు అంతా కలిసి పాల్గొంటున్నారు. మరోవైపు.. ఆపరేషన్ కమలం పెద్దగా వర్కౌట్ అవకపోవడంతో ఆపరేషన్ హస్తం చేపట్టింది. ఇప్పటికే పొంగులేటి, జూపల్లి కృష్ణారావులు పార్టీలే చేరేలా మంతనాలు పూర్తి చేశారు. రేపో మాపో వారిద్దరు హస్తం గూటికి చేరనున్నారు. వీరితో పాటు నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత గుర్నాథ్ రెడ్డిలు సైతం హస్తం పార్టీకి టచ్ లో ఉన్నారు. మరోవైపు తాండురు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డితో విభేదాలు ఉన్న పట్నం మహేందర్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇలా బీఆర్ఎస్ కు ఎదుర్కోవాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లే అవుతుందనే సంకేతం.. ఇతర పార్టీల్లోని నాయకులకు పంపిస్తున్నట్లైంది.




## జమ్మూకాశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి డా.నిర్మల్ సింగ్ కు సన్మానం

**విశాలభారతి - వరంగల్ బ్యూరో:** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని శివనగర్ శ్రీరామ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి జమ్మూ కాశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ నిర్మల్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కల్చరల్ సెల్ కన్వీనర్ మురళి మనోహర్ నిర్మల్ సింగ్ ను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మురళి మనోహర్ మాట్లాడుతూ కేటిఆర్ వరంగల్ పర్యటన సందర్భంగా బిజెపి నాయకులను హౌజ్ అరెస్టు లు చేయడం పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణ రాష్ట్రం లో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బుద్ధితో కాకుండా ఐపీఎస్ బుద్ధితో చూడండి

**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**



**విశాలభారతి - ఆంధ్రప్రదేశ్:** రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నాయంటూ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో జరుగిన దారుణాలకు ఏకరువు పెడుతూ డీజీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బాపట్లలో 15 ఏళ్ల పిల్లాడిపై వైసీపీ కార్యకర్త పెట్రోల్ పోసి తగులబెట్టడం నేరం కాదా అంటూ ప్రశ్నించారు. "డీజీపీ గారు రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, క్రైమ్ రేట్ పెరగలేదని నిన్ననే కదా మీకు మీరు సర్టిఫికెట్ ఇచ్చుకున్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలేనికి చెందిన మీ వైసీపీ కార్యకర్త వెంకటేశ్వరరెడ్డి టెన్త్ క్లాస్ అబ్బాయి అమర్నాథ్‌ను అత్యంత దారుణంగా కొట్టి తగలబెట్టడం నేరం కాదా సార్. తన అక్కని వేధిస్తున్న వైసీపీ కార్యకర్త వెంకటేశ్వరరెడ్డిని నిలదీయడమేనా బీసీ బాలుడు అమర్నాథ్ చేసిన పాపం. దయచేసి వైసీపీ బుద్ధితో కాకుండా ఐపీఎస్ బుద్ధితో చూడండి. ఇన్ని దారుణాలు పాత బీహార్‌లోనూ జరిగి ఉండవు. సీఎం నియోజకవర్గంలో దళితుడు కృష్ణయ్య హత్య, సీఎం జిల్లాలో దళిత మహిళ నాగమ్మపై హత్యాచారం, సీఎం ఇంటి పక్కనే గ్యాంగ్ రేప్, నెల్లూరు లో పట్టపగలే యువతిపై రేప్, ఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్ ఈ దారుణమైన నేరాలు ఘోరాలు మీ కంటికి వైసీపీ పాలనలో చేపడుతున్న స్వచ్ఛందసేవా కార్యక్రమాల్లా కనిపించడం ఆంధ్రప్రదేశ్ ప్రజల దౌర్భాగ్యం. జగన్ పాలనలో ఏపీ క్రైం క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారిపోయింది" అంటూ లోకేష్ వ్యాఖ్యలు చేశారు.

## పెద్ద తండాలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



**మహబూబాబాద్ - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పెద్దతండ గ్రామ పంచాయతీలో సర్పంచ్ శ్రీమతి వనజ శ్రీరామ్ అధ్యక్షతన గిరిజన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు శ్రీరాం నాయక్ మాట్లాడుతూ గత ఏ ప్రభుత్వంలో గిరిజనులకు మేలు జరగనంతగా ప్రస్తుతం కెసిఆర్ ప్రభుత్వంలో అన్ని రకాల సంక్షేమ అభివృద్ధి ఫలాలు గిరిజనులకు అందినాయని తెలిపారు గిరిజన చిరకాల కోరిక అయిన తండాలను గ్రామ పంచాయతీలుగా 3146 కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారని తెలిపారు. అదేవిధంగా గిరిజనులకు 6% శాతం నుండి 10% శాతం రిజర్వేషన్ పెంచిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందని తెలిపారు అదేవిధంగా గిరిజనులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో కొత్తగా 94 గురుకులాలను ఏర్పాటు చేశారని 22 డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారని అదేవిధంగా రైతుబంధు ద్వారా 8.2 లక్షల గిరిజన కుటుంబాలకు రైతుబంధు అందిస్తున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం మరియు కళ్యాణ లక్ష్మి ఒక లక్ష యాభై ఐదు వేల మందికి 136 కోట్ల రూపాయలను అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేశారు ఇలాంటి కార్యక్రమంలో కెసిఆర్ తో పాటుగా గిరిజనులకు అభివృద్ధి చేయడంలో భాగస్వామ్యం వహిస్తున్న మన ఊరి ఆడబిడ్డ శ్రీమతి సత్యవతి రాథోడ్ గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గారు భాగస్వాములు కావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనజా శ్రీరామ్ తో పాటు వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ చండిక అమ్మవారి కి వెండి పాదుకలు,శ్రీ చక్ర పళ్లెం సమర్పణ

**విశాలభారతి - పాలకుర్తి :** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో చండిక అమ్మవారికి భక్తుడు వెండి పాదుకలు పాదాలు, శ్రీ చక్ర పళ్లెం సమర్పించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు.శనివారం వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక గ్రామానికి చెందిన భక్తులు కరిమిళ్ళ వెంకటేశ్వరరావు సోమక్క ,ప్రవీణ్ ప్రతిభ కుటుంబ సభ్యులు 1 కిలో182 గ్రాముల మిశ్రమ వెండి తో రూ1,01,800. విలువైన తయారుచేసిన వెండి పాదుకలు పాదాలు, శ్రీ చక్ర పళ్లెం సమర్పించినట్లు ఆలయ ఈవో తెలిపారు




## అమ్మ చారి డబల్ ట్రస్ట్ ఆపన్న హస్తం

**పాలకుర్తి - విశాలభారతి** :అమ్మ చారి టబుల్ ట్రస్ట్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన చిన్నలా అభిసారిక కుటుంబసభ్యులను పరామర్శించిన ట్రస్ట్ ప్రతినిధులు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి చిదురాల గడ్డంశ్రీనివాస్ టీచర్ సహకారంతో 50 కేజీల బియ్యం,నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి జీడి హరీష్,ట్రస్ట్ ప్రతినిధులు విరమనేని రాజేశ్వరరావు,భూక్య వీరు వారి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల కళ్ళలో ఆనందం చూడటమే సిఎం కేసిఆర్ లక్ష్యం

**విశాలభారతి - రాయపర్తి:** గిరిజనుల కళ్ళల్లో ఆనందం చూడటమే సీఎం కేసీఆర్ లక్ష్యమని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.శనివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా రాయపర్తి మండలం దుబ్బ తండ గ్రామంలో గిరిజనోత్సవం ఉత్సవాల్లో భాగంగా స్థానిక సర్పంచ్ దేదావత్ కమల వెంకన్న అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఇంచార్జి పరుపాటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు దేదావత్ జగన్, ఉప సర్పంచ్, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువతులు పొట్టి దుస్తులు వేసుకోవచ్చా?

- **హిజాబ్ వేసుకుంటే తప్పేంటి?**
- **ఒళ్లంతా కప్పుకోవడం మంచిదే..**
- **హిజాబ్ తో ఏ ఇబ్బంది లేదు**
- **హోంమంత్రి మహమూద్ అలీ కామెంట్స్**
- **హైదరాబాద్‌లోనూ హిజాబ్ వివాదం**



**విశాలభారతి - హైదరాబాద్:** యువతుల దుస్తులపై మంత్రి మహమూద్ అలీ సంచలన కామెంట్స్ చేశారు. పొట్టి దుస్తులు వేసుకుంటే ఇబ్బంది కానీ.. మొత్తం కప్పేలా వేసుకుంటే ప్రాబ్లం ఏమిటంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సెన్సేషనల్ గా మారాయి.

హైదరాబాద్‌లో హిజాబ్ వివాదం కలకలం రేపింది. శనివారం ఉదయం హైదరాబాద్‌లోని కేవీ రంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో హిజాబ్ వివాదం తెరమీదకు వచ్చింది. హిజాబ్ ధరించి పరీక్ష రాసేందుకు వచ్చిన ముస్లిం విద్యార్థినులను కాలేజ్ సిబ్బంది లోపలికి వెళ్లనివ్వబోమని చెప్పడం వివాదానికి దారితీసింది. పలువురు ముస్లిం విద్యార్థినులు శుక్రవారం నిర్వహించిన డిగ్రీ ఉర్దూ మీడియం సప్లిమెంటరీ పరీక్షకు హిజాబ్ ధరించి వచ్చారు. అయితే. పరీక్షా కేంద్రంలోకి వారిని కాలేజీ సిబ్బంది అనుమతించడానికి నిరాకరించింది. హిజాబ్‌తో రావద్దని సూచించారు. అలా చెప్పడంతో విద్యార్థినులకు, కాలేజ్ సిబ్బందికి మధ్య వాగ్వాదం తలెత్తింది.

**హిజాబ్‌తో పరీక్షకు అనుమతించని కాలేజీ యాజమాన్యం**

వారితో గొడవెందుకనుకున్న కొంతమంది విద్యార్థినులు హిజాబ్ తీసేసి పరీక్షలు రాశారు. మరికొంత పెద్దలకు చెప్పడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. చివరికి కాలేజీ యాజమాన్యం హిజాబ్‌తోనే విద్యార్థినులను పరీక్షకు అనుమతించారు. అరగంటపాటు తమను ఆపేశారని గతంలో ఎప్పుడూ ఇలా చేయలేదని విద్యార్థినులు అసంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత రోజు నుంచి అంటే.. శనివారం నుంచి హిజాబ్ లేకుండానే రావాలని కాలేజ్ యాజమాన్యం చెప్పడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీకి ఫిర్యాదు చేశారు.

**హోంమంత్రి దృష్టికి వివాదం**

దీనిపై ఆయన ముస్లిం మహిళలకు హిజాబ్ అనేది సర్వసాధారణమని పరీక్షా కేంద్రంలోకి హిజాబ్‌తో విద్యార్థినులను అనుమతించకపోవడంపై విచారణ జరిపించి, చర్యలు తీసుకుంటామని అన్నారు. హిజాబ్ తో పరీక్షలు రాయవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఎవరి డ్రెస్సింగ్‌నైనా ఆహార్యాన్నైనా గౌరవించాలని, . తలనుంచి పాదాల వరకు కప్పి ఉంచే దుస్తుల విషయంలో గొడవ తగదని అన్నారు . అమ్మాయిలు ఏ దుస్తులు వేసుకున్నా సమస్య కాదు... అయితే పొట్టి దుస్తులు వేసుకోవడంతోనే సమస్యలు కొన్ని సందర్భాలలో వస్తున్నాయని అన్నారు.

**మహమూద్ అలీ వ్యాఖ్యలు వైరల్**

మహమూద్ అలీ ఇలా మహిళ వస్త్రధారణ గురించి మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో మాట్లాడిన మాటలు వైరల్ అయ్యాయి. విమర్శలు రావడంతో మహమూద్ అలీ కూడా స్పందించారు. తాను మహిళలపై ఎన్నడూ అగౌరవ వ్యాఖ్యాలు చేయలేదని, అలాగే వారు ధరించే డ్రెస్ విషయంలోనూ తాను అభ్యంతరం తెలపలేదని వివరణ ఇచ్చారు..



## స్వరాష్ట్రంలో గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు

**భద్రాచలం - విశాలభారతి :** భద్రాచలంలోని గిరిజన భవన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గిరిజనోత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణ యుగం గిరిజనుల ఆస్తిత్వాన్ని గుర్తించి రాష్ట్రం ఏర్పడిన అనతి కాలంలోనే గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేసి చూపించారని అన్నారు. రిజర్వేషన్లను 10% పెంచడంతో విద్య ఉద్యోగాలలో వారికి ఎక్కువ అవకాశాలు దొరుకుతున్నాయి, సీఎం కేసీఆర్ గారికి గిరిజనులు జీవితాంతం రుణపడి ఉంటారు అన్నారు

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ గారు పెద్దపీట వేస్తున్నారు అన్నారు, వెనుకబడిన తరగతులు షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు మైనార్టీ ప్రజల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు అన్నారు. అన్నింటికీ మించి గిరిజనుల బిడ్డలకు ఆధునికైనా సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య బోధన అందాలనే కొత్త ఎస్టీ రెసిడెన్షియల్, స్కూల్స్ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు.సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం గిరిజనుల జనాభా శాతానికి అనుగుణంగా గిరిజన రిజర్వేషన్లను 6% నుంచి 10% పెంచారని గుర్తు చేశారు దీంతో గిరిజన విద్యార్థులకు విద్యా ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున పెరిగాయి గత సంవత్సరం ఇంజనీరింగ్ మెడికల్ విద్యార్థులకు సీట్లు అదనంగా వచ్చాయి గ్రూప్ 1 గ్రూప్ 2 ఇతర శాఖలలో పోస్టుల నియమకాలలో గిరిజనులకు అవకాశాలు పెరిగాయని పేర్కొన్నారు. గిరిజన గ్రామాల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వం కుళాయిల బిగించి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీటిని అందిస్తున్నది , దీనివల్ల అడవి బిడ్డలకు విష జ్వరాలు అనారోగ్యాలు బారిన పడే పరిస్థితి దూరమయిందని ఆయన అన్నారు, అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. దేశంలో ఎక్కడైనా విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి , బంజారా భవనాలను హైదరాబాదులోని బంజారాహిల్స్ లో నిర్మించుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు లోక్ సభ పార్లమెంటరీ పక్ష నేత నామా నాగేశ్వరరావు , రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి , ఎమ్మెల్సీ తాత మధుగారు, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు , అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ , జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ , ఐటీడీఏ పీవో శ్రీ గౌతమ్ పోట్రు , జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీ రంజిత్ నాయక్ , జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరురా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకలు

**దేవరుప్పల - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ గిరిజన ఉత్సవం సందర్భంగా పల్లా సుందర్ రాంరెడ్డి ఆధ్వర్యంలో బంజర, పొట్టి గుట్ట , దేవుని గుట్ట , లకావత్ తూర్పు తండాలలో ఆయా సర్పంచ్ ల అధ్యక్షతన మరియు లకవత్ తండా సర్పంచ్ లకావత్ సత్తెమ్మ నెహ్రూ అధ్యక్షతన గిరిజన దినోత్సవం పురస్కరించుకొని ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ కి వారి ఆచారం ప్రకారం బోగు బండారం సమర్పించి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాలభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అందిస్తున్న పలు సంక్షేమ పథకాలపై మాట్లాడుతూ 1851 గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులను స్వపరిపాలనను అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రబెల్లి దయాకర్ రావు ధన్యవాదాలు తెలుపుతూ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేష్ గౌడ్, తహసిల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ యాకు నాయక్, నియోజకవర్గ గిరిజన నాయకుడు రామ్ సింగ్ నాయక్, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు, రత్నాకర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గణేష్ నాయక్, మండల యువజన అధ్యక్షులు నవీన్ నాయక్, సర్పంచులు మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, శంకర్ నాయక్, బాలు నాయక్, రెడ్డి రాజుల రమేష్ , మాలోత్ కవిత మధుసూదన్, గ్రామ పార్టీ అధ్యక్షులు లకావత్ హచ్చ, ధరావత్ శ్రీరాములు, తాటిపెల్లి మహేష్, మూడ రవి ఉపసర్పంచ్ భూక్య శీను. కాశబోయిన మల్లేష్, ఫైండ్ల రవి, లకావత్ బాలు, ఇస్తారు, లక్కీ, పూలమ్మ, తిరుపతి, సురేష్, శేఖర్, గడ్డం ఎల్లయ్య, ప్రదీ, అతిరం తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులు అభివృద్ధి చెందాలన్నదే కేసీఆర్ లక్ష్యం

**- ఎమ్మెల్యే భగత్**



**గుర్రంపోడు - విశాలభారతి** : నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలం తేనేపల్లి, గాసిరామ్ తండాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ గిరిజనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పాల్గొని తేనేపల్లి తండ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించబోయే గ్రామ సచివాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తండాకు చేరుకున్న ఎమ్మెల్యే భగత్ కుమార్ కి ప్రజా ప్రతినిధులకు స్థానిక సర్పంచ్ వడిత్య రజిత నాగరాజు నాయక్ కోలాట డబ్బు చప్పులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి స్వపరిపాలన చేసుకునే విధంగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని, అన్ని రంగాల్లో వెనుకబడ్డ గిరిజనులను గత పాలకులు వారి అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహించారని తెలంగాణ సీఎం కేసీఆర్ విద్యా, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించడంతోపాటు హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో కోట్ల రూపాయలు వెచ్చించి బంజారా భవన్ నిర్మించిన నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్ కి గిరిజనులు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు,వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి,ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్ రావు, ఉపాధ్యక్షులు వెలుగు రవి,సర్పంచ్ లు రజిత నాగరాజు నాయక్ , గాసిరామ్ తండా సర్పంచ్ మెగవత్ బిక్కి దాసు నాయక్, చాడ చక్రవర్తి, జక్కల భాస్కర్, కామాల్ల నరసింహ,మర్రి సైదులు, పోలే రామచంద్రం చంద్రమౌళి, ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ సురేందర్, మాజి ఎంపీటీసీ రొంటి మల్లయ్య , మండల సీనియర్ నాయకులు , మేకల వెంకట్ రెడ్డి,తరి వెంకటయ్య, యువజన అధ్యక్షులు కుప్ప పృధ్వి రాజు,ఏస్సీ సెల్ మండల అధ్యక్షులు బొంగరాల శ్రీను,మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఏలుకొండ నగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మర్ల రమేష్, ఉపాధ్యక్షులు కట్ట సత్యనారాయణ,ఆవుల కుమార్, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఒడిత్య తానేష్, చిరంజీవి నాయక్, రజనీ కాంత్,మేడి లింగయ్య, పోలేని నరసింహ, ఇటికాల శివ, మారపాక వెంకటయ్య, బొల్లం నరసింహ,ఉప సర్పంచ్ కూర శ్రీను,బాణాల రామకృష్ణారెడ్డి, సందీప్,బొల్లం నరేష్, పూల సహదేవ్, కొండపల్లి గిరి,శివర్ల రామలింగం, కున్ రెడ్డి శంకర్ రెడ్డి,సింగం బాలకృష్ణ, యాదగిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరు నెలల్లో బీజేపీ ప్రభుత్వం

**○ రవి కుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి- విశాలభారతి** : గడప గడపకు బీజేపీ, ప్రజల గోసరవన్న భరోసా ప్రజాయాత్ర 57 వ రోజు మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగం పేట్, శ్రీరామ కాలనీ, మేఘహిల్స్ లలో కొనసాగింది. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి కరపత్రాలను పంచుతూ, బి.ఆర్.ఎస్ అవినీతిని ప్రజలకు తెలియజేస్తూ , కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బీజేపీ శ్రేణులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసిఆర్ ఎన్నికలొచ్చిన ప్రతిసారీ దొంగ హామీలతో ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తారని, కేజీ టు పి.జి , మోడల్ స్కూల్స్ , జిల్లాకో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , మండలానికో 100 పడకల హాస్పిటల్ , నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, గిరిజన బంధు,దళిత బంధు, టెక్స్టైల్ జోన్లు, డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇలా అన్ని హామీలు ఇచ్చారు , వీటిలో ఒక్కటైన నెరవేర్చారా ..అని ప్రశ్నించారు.

ఈ నియోజకవర్గంలో గతంలో భిక్షపతి యాదవ్ హయాంలో స్కూల్స్ , అంగన్వాడీ , రోడ్లు, డ్రైనేజీ, మంజీరా లైన్లు, స్ట్రీట్ లైట్స్, రేషన్ షాపులు ,ఇలా ఆయన చేసిన అభివృద్దే కానీ వీళ్ళు 9 సంవత్సరాలలో ప్రజలకు ఏలాంటి ఉపయోగకరమైన పనులు చేయలేదన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, భారతీయ జనతా పార్టీ ని అఖండ మెజారిటీతో తథ్యం అన్నారు. ఈ పాదయాత్రలో నా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , నాయకులు రాధాకృష్ణ యాదవ్, ఏల్లేష్ , సీనియర్ నాయకులు చంద్ర శేఖర్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, విజయ్ , అశోక్, మంజునాథ్, గోపాల్, మధు యాదవ్, మదనా చారి, శ్రీశైలం కుర్మ , పద్మ, యాదయ్య , వినయ్ బాబు, శ్రీనివాస రెడ్డి, ఆనంద్, శివ, మహేందర్, నరేష్, భారతి , పార్వతి, నాగులు ,మల్లీశ్వరి, లోకేష్, కృష్ణ , బాలు నాయక్ , నరేష్, వెంకటేష్, సత్య కీర్తి, రంజిత్, సుమన్, అజయ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధితో ఆర్థిక భరోసా

**- ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి-విశాల భారతి** : మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ కి చెందిన రవి కుమార్ పర్వత నేనికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా.. సీఎంఆర్ ఎఫ్ నుంచి రూ. 2లక్షలు మంజురయ్యాయి.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ ఎఫ్ ఎల్ ఓసి పత్రాన్ని ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి భరోసా నిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్ పాల్గొన్నారు.





# 'అధికారులు తీరు మార్చుకోవాలి'

**విశాల భారతి, తుర్కయంజాల్:**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తుర్కయంజాల్లో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడం శోచనీయమని టి.పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. తుర్కయంజాల్లోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కాంగ్రెస్ కౌన్సిలర్లు లేకుండా పట్టణ ప్రగతి కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని మండిపడ్డారు. ఎమ్మెల్యే కిషన్రెడ్డి తీరు మున్సిపల్ పాలకవర్గాన్ని అవమానించేలా ఉందన్నారు. కిషన్రెడ్డికి మున్సిపల్ కమిషనర్, అధికారులు దాసోహమైనట్లు ప్రవర్తించడం శోచనీయమన్నారు. పురపాలిక అభివృద్ధికి కిషన్రెడ్డి ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పక్క నియోజకవర్గం మహేశ్వరంలో రూ.వందల కోట్లతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తున్నారని, ఇబ్రహీంపట్నంలోని మున్సిపాలిటీల్లో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. కిషన్రెడ్డి రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా మారి ప్రభుత్వ భూములను హెచ్ఎండీఏకు అప్పగించారని ఆక్షేపించారు. భవిష్యత్ లో ఆస్పత్రికి గానీ, కాలేజీ గానీ, ఆఫీసు భవనాలకు కట్టేందుకు గానీ వీలు లేకుండా అమ్ముకున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టి.పీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్రాజ్గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కంబాలపల్లి ధన్రాజ్, బండారి బాలప్ప, కోఆప్షన్ సభ్యులు సుజాత అలీ, నాయకులు మేతరి దర్శన్, కాకుమాను చిన్నయ్య, మహ్మద్ గౌస్, మంఖాల దాసు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి అధికారులు దృష్టికి తీసుకెళ్తాం

**శేరిలింగంపల్లి-విశాలభారతి** : భారతీయ జనతా పార్టీ ప్రజా ఆశీర్వాద యాత్ర మియాపూర్ 108వ డివిజన్ టాకీ టౌన్ సినిమా హాల్స్ వద్ద 3వ రోజు విజయవంతంగా కొనసాగింది. మొవ్వా సత్యనారాయణ, కొరడాల నరేష్ , ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టాకీ టౌన్ సినిమా హాల్స్ నుంచి ఫ్రెండ్స్ కాలనీ, మియాపూర్ విలేజ్ , ప్రగతి ఎంక్లేవ్, ఆర్ వి అవనేంద్ర చిరంజీవి నగర్, విడియా కాలనీ మీదుగా కొనసాగించారు.ఈ పాదయాత్రలో భాగంగా ఇంటింటికి తిరిగారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజా ఆశీర్వద యాత్రలో మొవ్వ సత్యనారాయణ

పలువురు ఐటి ఉద్యోగులు నాయకులను కలిసి ట్రాఫిక్ సమస్యల నుంచి మాకు విముక్తి కలిగించాలని అభ్యర్థించారు.దోమల బెడద, అస్తవస్థమైన రోడ్లు, చెరువుల ఆధునికరణలో జరుగుతున్న జాప్యాన్ని చెరువుల ఆక్రమణల గురించి వివరించారు, తదితర అంశాలను స్థానికులు వారి దృష్టికి తీసుకువచ్చారు. పాదయాత్రలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మొవ్వా సత్యనారాయణ గారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అరాచకాలను, కబ్జాలను ప్రజలకు తెలియజేస్తూ.. నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తెలిసేలా కరపత్రాల పంచుతూ పాదయాత్ర కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఆరు పదుల వయసులో సామాజిక సేవ

- **మానవత్వాన్ని చాటుకుంటున్న శాంతమ్మ.**
- **గ్రామంలో ఎవరికి ఇబ్బంది వచ్చినా తనవంతు సహాయం**



**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి** : శాంతమ్మ పేరు వినగానే అందరూ మనసులో ఒక ఆప్యాయత శాంతి నెలకొంటుంది. మనసులో ఇలాంటి కల్మషం లేకుండా, నిర్మల హృదయమే భగవంతుని ఆలయం అన్నట్టు. కష్టపడితే దేవుడు ఇష్టపడతాడు అనే రీతిలో గ్రామ ప్రజలకు ఇప్పటికీ సేవలందిస్తుంది సల్ల శాంత కుమారి. ఆమె గురించి చెప్పాలంటే ఎన్ని పుస్తకాలు రాసిన తక్కువే. 1989 నుండి నిరక్షరాశులకు అప్పట్లో గ్రామపంచాయతీలో రాత్రి బడులు ప్రభుత్వం నెలకొల్పింది. దీనికి నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం బర్దిపూర్ గ్రామానికి చెందిన సల్ల శాంతకుమారి ఆజ్యం పోశారు. అలుపెరుగని సమాజ సేవకురాలిగా తనవంతు స్వయంగా గ్రామానికి ఏదో విధంగా ప్రజలకు సహకరిస్తున్నారు. సల్ల శాంతకుమారి అమ్మ అంటే బర్దిపూర్ గ్రామంలో తెలియని వారు ఉండరు. నిరుపేదలకు బియ్యం, వస్తువులను అందించి సమాజ సేవకురాలిగా పేరుగాంచింది. నేటి రోజుల్లో తన స్వార్థం కోసం ఎదురుచూసే వ్యక్తులు ఇతరుల కోసం చేస్తే నాకేం వస్తుందని స్వార్థంతో నిండుకున్న నా ప్రపంచం సల్ల శాంత కుమారుని చూసి నేర్చుకోవాల్సిందే. గ్రామంలో ప్రతి ఒక్కరు ఆమె పరంగా ఏదో విధంగా సహాయం పొందిన వారే. తన ఇంటికి వచ్చిన వారికి లేదని చెప్పకుండా తనవంతు సహాయం గా ఏదో రూపకంగా ఉపయోగపడతారు. బర్దిపూర్ శాంతమ్మ అంటే పక్కన ఉన్న రెండు మూడు గ్రామాలకు కూడా పెట్టింది పేరు. కులం రీత్యా బ్రాహ్మణుల లక్షణాలు వందకు వందకు పైగా పాటిస్తున్నారు. ప్రజలతో మెప్పు, గ్రామంలో కలియా గొలుపుతనం, సహాయపడడం. నిస్వార్థ బుద్ధి, కల్మషం లేని హృదయం, ప్రజలకు ఎలాగైనా సేవలందించాలి అనే పెద్ద మనసు.. ఇలా చెప్పుకుంటూ పోతుంటే ఆమె ఖాతాలు ఎన్నో మజిలీలు ఉన్నాయి. నేటి రోజులో రోడ్డుపై వెళ్తున్న వారు కింద పడితే లేపలేని పరిస్థితిలో ఉన్న మనుషులు.. మానవత్వాన్ని మరిచి పశువుల జీవిస్తున్న ప్రజలు ఎందరో మనకు తరస పడుతూ ఉంటారు. శాంతమ్మ లాంటి సహృదమైన వ్యక్తులు మనకు అరుదుగా కనిపిస్తారు. మహిళ దినోత్సవ సందర్భంగా కాంతమ్మ కు విశాల భారతి ఆన్లైన్ దినపత్రిక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతుంది.



# గెలుపు లక్ష్యంగా పనిచేద్దాం

**విశాల భారతి - శాయంపేట** :భూపాలపల్లి నియోజకవర్గంలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐ ఎన్ టి యు సి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ. టిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.అనంతరం నూతన ఐ ఎన్ టి యు సి మండల కమిటీని ప్రకటించడం జరిగినది.ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులుగా మారపల్లిరాజేందర్,ఉపాధ్యక్షులుగా అక్కపాక రాజు,ప్రధాన కార్యదర్శిగా తప్పెట్ల సురేందర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా అడప కుమారస్వామి, ప్రచార కార్యదర్శిగా కోకిల రాజు, సహాయ కార్యదర్శిగా వడ్డేపల్లి మహేందర్, కోశాధికారిగా కౌటం లక్ష్మీనారాయణ,కార్యవర్గ సభ్యులుగాయార తిరుపతి, యాట సదానందం, పెండేల రమేష్, మామిడి శ్రీను, ముక్కెర సురేష్, కరట్లపల్లి వీరన్న, బోమ్మకంటి రమేష్, ఎండి సాదిక్ బాసన్ శ్రీనివాస్, ఎడ్ల శరత్ లను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు లడే రాజ్ కుమార్, చింతల రవిపాల్, బాసని మార్కండేయ, మారేపల్లి రాజు, మారపల్లి కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నార్కట్ పల్లి - విశాలభారతి** : ఆన్ లైన్ మోసాలు అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నార్కట్ పల్లి సీఐ శివరాం రెడ్డి కోరారు. నార్కట్పల్లి పట్టణంలోని బీసీ కాలనీలో సిఐ శివరాం రెడ్డి నార్కట్పల్లి ఎస్సై సైదా బాబు, చిట్యాల ఎస్ఐ రవి మరియు సిబ్బందితో కలిసి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. అందులో భాగంగా సరైన ధ్రువ పత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 1కార్ ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ శివరాం రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలతో నార్కట్పల్లి పట్టణంలోని బీసీ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించామని అన్నారు. ప్రతి ఇంటిని తనిఖీ చేసామని అందులో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని పలు వాహనాలను సీజ్ చేశామని సరైన ధ్రువపత్రాలు చూపించినచో వారి వాహనాలు వారికి అప్పగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో మనోధైర్యం కలిగేలా కమ్యూనిటీ పోలీసింగ్ గురించి వివరించామని అన్నారు. దొంగతనాలు ఆన్లైన్ మోసాలు రోడ్డు ప్రమాదాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. ముఖ్యంగా బీసీ కాలనీలో సీసీ కెమెరాలు తక్కువగా ఉన్నాయని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వాటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించామని తెలిపారు.



# 4వ రోజు పోలీస్ అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన

**సూర్యాపేట - విశాలభారతి** : పోలీస్ కానిస్టేబుల్ ఎస్.ఐ అభ్యర్థుల దృవపత్రాల పరిశీలన 4వ రోజు జిల్లా పోలీస్ కార్యాలయలంలో కొనసాగింది. జిల్లా యస్.పి రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిశీలన చేయాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులు సకాలంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకోవాలని, అడ్మిట్ కార్డు నందు తెలిపిన అన్ని ధ్రువపత్రాలను వెంట తెచ్చుకోవాలని సూచించారు. 4వ ధ్రువ పత్రాల పరిశీలనకు 409 మంది పురుష అభ్యర్థులు, 173 మంది మహిళా అభ్యర్థులు హాజరయ్యారు.



# గిరిజన సర్పంచ్లకు ఘన సన్మానం

**విశాలభారతి - వాజేడు** :ములుగు జిల్లా వాజేడు మండలం కేంద్రంలో వివిధ గ్రామ పంచాయతీలోన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గిరిజన సర్పంచులను శనివారం అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి పండుగను విజయవంతం చేయాలి



**నూతనకల్ - విశాలభారతి** : తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ దగ్గర జరిగే మంచినీళ్ల పండుగను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు మండల ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం దగ్గర నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు మంచినీటి బిందెలతో రావాలని అనంతరం మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద మంచినీటి పండుగ, సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై మంచి నీటి పండుగ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ మోహన్ రావు,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు సురేందర్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్,పన్నాల రమ మల్లారెడ్డి,బిక్కి బుచ్చయ్య గౌడ్,రేస్ వెంకటేశ్వర్లు, బద్దం ప్రశాంత్ రెడ్డి,కొచ్చర్ల బాబు,యాస సోమిరెడ్డి,మొగుళ్ళ వెంకన్న,కనకటి మహేష్, బత్తుల సురేష్,వెంకన్న, మాతంగి సోమనర్సమ్మ యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా గిరిజన దినోత్సవం.



**విశాలభారతి - శాయంపేట** : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాలలో భాగంగా శాయంపేట మండలం సూర్యనాయక్ తండ గ్రామంలో నిర్వహించిన గిరిజన దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొన్నారు.ఈ సందర్భంగాగండ్ర జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం సాధించిన తరువాత ముఖ్యమంత్రి తండలపై ప్రత్యేక దృష్టి పెట్టి తండలను గూడాలను గ్రామా పంచాయితీలుగా చేసి గిరిజనుల చిరకాల వాంఛ తీరుస్తూ పంచాయతీ హోదా కల్పించారు.విద్యలో ఉద్యోగాలలో గిరిజనులు వెనుకబాటులో ఉండరాదని గిరిజన బిడ్డలకు ఎస్టీ రిజర్వేషన్ 10 శాతం పెంచి గిరిజనుల బ్రతుకుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపారు.గిరిజనుల ఆత్మగౌరవ ప్రతికగా 45 కోట్లతో హైదరాబాద్ నడిబొడ్డున సంత్ సేవాలాలు

మరియు కొమురం భీం భవనాలను గిరిజనుల కోసం నిర్మించడం జరిగింది. గిరిజనులు ఆదివాసులు ఆరాధ్యంగా భావించే సంత్ సేవాలాల్ మరియు నాగోబా మేడారం జాతర ను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది.తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టలు ఇవ్వడం జరుగుతుంది.తెలంగాణ స్వరాష్ట్రం రాకముందు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తండలను ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించి తండలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు.ఈకార్యక్రమం అనంతరం సంత్ సేవాలాల్ చిత్రపటానికి కొబ్బరి కాయ కొట్టి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి,వైస్ ఎంపీపీ లత లక్ష్మా రెడ్డి,సర్పంచ్ భూక్య రమేష్, పిఎసియస్ చైర్మన్ శరత్,మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు అబ్బు ప్రకాష్ రెడ్డి,పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ నందం,బీఆర్ఏస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్,గిరిజన రాష్ట్ర నాయకులు లింగు నాయక్,ఎంపిడివో కృష్ణ మూర్తి, పంచాయతీ కార్యదర్శి తిరుపతమ్మ పాల్గొన్నారు.

# తలాయి జల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలి

- కేసీఆర్ హామీ ఇచ్చి 15 ఏళ్లైనా ఎందుకు పూర్తి చేయలేదు?
- ఆదివాసీల అభివృద్ధి,సంక్షేమం పట్టని బీఆర్ఎస్ పార్టీ



**బెజ్జూర్-విశాల భారతి:** ప్రాణహిత నదిపై నిర్మించ తలపెట్టిన తలాయి జల విద్యుత్ కేంద్రాన్ని ప్రభుత్వం ఎందుకు నిర్మించడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు."ఓటు మీదే నోటు మీదే" అనే నినాదంతో పార్టీ సిర్పూర్ ఇంచార్జ్ అర్షద్ హుస్సేన్ చేపట్టిన యాత్ర బెజ్జూర్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కొనసాగింది. బెజ్జూరు మండలం తలాయి గ్రామ సమీపంలో నిర్మించ తలపెట్టిన జల విద్యుత్ కేంద్రం స్థలాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తలాయి జల విద్యుత్ కేంద్రం నిర్మిస్తానని కేసీఆర్ హామీ ఇచ్చి 15 ఏళ్ళైనా ఇంతవరకు దానికి అతీ గతీ లేదని విమర్శించారు.జల విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు తలాయి వద్ద పుష్కలమైన జల వనరులు ఉన్నా కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు నిర్మించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేపడితే జిల్లా అంతటికి విద్యుత్ సరిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల సమయంలో పాలకులు హామీలు ఇవ్వడం తప్ప,ఆచరణకు నోచుకోవడం లేదని విమర్శించారు. జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ఈ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.జల విద్యుత్ కేంద్రాన్ని తక్షణమే నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తలాయి జల విద్యుత్ కేంద్రం దానికి అనుసంధానంగా ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తే ఇక్కడున్న బీడు భూములన్నీ సస్యశ్యామలమవుతాయని తెలిపారు.తెలంగాణ ఏర్పడిన తరువాత ఆదివాసీ,గిరిజన బిడ్డల బతుకులు బాగు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఆదివాసీలకు పోడుపట్టాలు ఇవ్వడంలో రిజర్వేషన్లు పెంచడంలో బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.బీఎస్పీ అధికారంలోకి వస్తే వెంటనే ఆదివాసి గూడెల్లో ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించే బాధ్యతను కూడా బీఎస్పీ తీసుకుంటుందన్న ఆయన వచ్చే ఎన్నికల్లో అధికారం టిఆర్ఎస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు.

విద్య వ్యవస్థను నాశనం చేస్తున్న కేసీఆర్: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**మన ఊరు-మన బడి నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్న**

ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు ఉద్దేశించిన 'మన ఊరు మన బడి' పథకానికి నిధులు విడుదల చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. "ఓటు మీదే నోటు మీదే" నినాదంతో పార్టీ సిర్పూర్ ఇంచార్జ్ అర్షద్ హుస్సేన్ చేపట్టిన యాత్ర బెజ్జూర్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కొనసాగింది. యాత్రలో భాగంగా శిథిలావస్థకు చేరిన కృష్ణపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆయన పరిశీలించారు.150 మంది విద్యార్థులన్న పాఠశాలలో సరిపడ టీచర్లు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్న ఆయన విద్యా ప్రమాణాలు పూర్తిగా అడుగంటి పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో విద్యా వాలంటీర్ల రద్దు చేసిన ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. మన ఊరు మనబడి కింద నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో పాఠశాలల్లో ఎక్కడ చూసిన సమస్యలు వెక్కిరిస్తున్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికీ నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు.

# రైతుల రుణమాఫీ వెంటనే ప్రకటించాలి



**నల్గొండ - విశాలభారతి :** రైతాంగానికి లక్షలోపు రుణాలు మాఫీ చేస్తామని నేటికి రుణమాఫీ ప్రకటించకపోవడం ఏమిటని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే రైతులకు రుణమాఫీ ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం నల్లగొండ మండల కమిటీ సమావేశం దొడ్డి కొమరయ్య భవనంలో ఉప్పుల గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి డబ్బులు వెంటనే ఖాతాలలో జమ చేయాలని అన్నారు. రైతాంగం తిరిగి నాట్లు పోసుకునే సీజన్ వచ్చినప్పటికీ పెట్టుబడి లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే పెండింగ్ బిల్లులు డబ్బులు వేయాలని అన్నారు. రైతుల రుణమాఫీ చేయకపోగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ నడ్డి విరుస్తున్నారని అన్నారు. బ్యాంకులో బలవంతంగా రైతుల ద్వారా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని అన్నారు. రైతుల రుణమాఫీ చేయాలని ఈనెల 22న జిల్లా కోపరేటివ్ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధరణిలో ఉన్న లోపాలను సవరించి రైతుల భూములకు పట్టాలు పంపిణీ చేయాలని పెండింగ్లో ఉన్న భూములను సర్వేలు నిర్వహించి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా భూమి పట్టా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ మండలంలో సాగునీటి వనరులైన చిన్ననీటి పంట కాలువలను వెంటనే తీయించి ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు నర్సింగ్ బట్ల వద్ద గల మోటారు పంపు చెట్లను తిరిగి పునరుద్ధరించి దోమలపల్లి కాలువ నర్సింగ్ పట్ల చెరువు నింపాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న జిల్లా అంజయ్య పోలే సత్యనారాయణ ఉప్పుల గోపాలు బొల్లు రవీందరు గోలి నరసింహ లింగస్వామి బొల్లోజు భారతమ్మ కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపా కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి



**మహబూబాబాద్ - విశాల భారతి :** ప్రజల హక్కుల కొరకు, సమాజంలో జరుగుతున్న ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్యాయాలు అక్రమాలు దౌర్జన్యాలు అవినీతి తదితర ప్రజా వ్యతిరేక చర్యలను ప్రశ్నించే, నిలదీసే, వ్యతిరేకించే గొంతుకలను ఉక్కుపాదంతో అణిచి వేయడంలో భాగంగానే ప్రొఫెసర్ హరగోపాల్ బొంబాయి హైకోర్టు దివంగత జడ్జి సురేష్, ప్రొఫెసర్ పద్మజ పౌరహకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్,

నారాయణ అడ్వకేట్లు రఘునాథ్, చిక్కుడు ప్రభాకర్, పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు వి సంధ్య, అరుణోదయ నాయకురాలు విమలక్క మరో 152 మందిపై పెట్టిన కుట్ర ఊప తదితర తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి కంటే రాష్ట్ర పౌర హక్కుల సంఘం నాయకుడుగా ఉండడమే తనకు ఇష్టమని తల అయిన నరక్కుంటాను కానీ మాట తప్పనని పదేపదే తెలంగాణ ఉద్యమ కాలంలో మాట్లాడిన కేసీఆర్ గత తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉండి బంగారు తెలంగాణ అని దేశానికే రాష్ట్రం ఆదర్శం అని దశాబ్ది ఉత్సవాలు జరుపుతూ ప్రచారం చేసుకుంటున్నా కెసిఆర్ తన పాలనలో ప్రజాస్వామ్యం ఏ విధంగా అమలు జరుగుతుందో అనేదానికి ప్రొఫెసర్ హరగోపాల్ లాంటి వారిపై బనాయించిన కుట్ర ఊపాల కేసే ప్రత్యక్ష నిదర్శనం. కేసు కంటే ముందే రెండు సంవత్సరాల క్రితం చనిపోయిన బొంబాయి హైకోర్టు జడ్జిగా పనిచేసిన హెచ్ సురేష్ పైన, అలాగే కేసు మోపే నాటికి జైలులో ఉన్న కొంతమంది పైన కేసులు బనాయించడం అంటే ప్రభుత్వము ఎంత దుర్మార్గంగా, దుందుడుకుగా అహంభావంతో ప్రజా హక్కులను అరించి వేయడానికి సిద్ధపడుతుందో అర్థమవుతుంది.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పాసిస్టు విధానాలను వ్యతిరేకిస్తున్నామని బయటకు గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ కేంద్ర ఎన్ఐఏ తో కుమ్మక్కై ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులపై ఉప కుట్ర కేసు బనాయించడం కెసిఆర్ నిజస్వరూపాన్ని తెలియజేస్తుంది. తక్షణమే తప్పుడు పద్ధతిలో పెట్టిన ఉపా కేసు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

## నలంద ఇన్విజిలేటర్ రామన్ ను డ్యూటీ నుండి తొలగించాలి.



**మహబూబాబాద్ - విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఉన్నటువంటి నలంద డిగ్రీ కాలేజీలో ఇన్విజిలేటర్ గా పనిచేస్తున్న రామన్ ను డ్యూటీ నుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక బట్టు అంజయ్య స్మారక భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... నలంద పరీక్ష సెంటర్లో ఇన్విజిలేటర్ గా పనిచేస్తున్న రామన్ ను ఇన్విజిలేటర్ డ్యూటీ నుంచి తొలగించాలని అన్నారు. పరీక్ష సెంటర్లో పరీక్షలు రాస్తున్న విద్యార్థులతో అనుచిత పదాలతో తిట్టడం సరికాదని అన్నారు. విద్యార్థులతో ఇలా మాట్లాడాలో కనీసం కామన్ సెన్స్ లేని లెక్చలర్ లను పరీక్ష సెంటర్లో డ్యూటీ ఇవ్వడం సరి కాదని అన్నారు. తక్షణమే నలంద కాలేజీ లో ఇన్విజిలేటర్ గా పనిచేస్తున్న రామన్ ను డ్యూటీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాదావత్ రాంబాబు, భూక్య సుమన్ , కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం ప్రభాకర్ రెడ్డి మృతి



**గుర్రం - పోడు - విశాలభారతి :** గుర్రంపోడు మండలం మక్కాపెల్లి గ్రామంలో మేకల ప్రభాకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించారు. బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి వారి పార్థీవ దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ధైర్యాన్ని నింపారు.



## బహుజనులంతా బిఎస్పీ వైపు

**జూన్ - విశాలభారతి :**ఎస్టి, ఎస్సీ ,బీసీ, మత మైనార్టీ బిడ్డలు బాగుపడలంటే బహుజన రాజ్యం రావాలని అప్పుడే బతుకులు మారుతాయయని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర అన్నారు. శనివారం చర్ల మండలంలోని జిపి పల్లి గ్రామంలో 50 కుటుంబాలు బీఎస్పీ పార్టీలో చేరారు.బిఎస్పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గం లో రోజు,రోజుకు బలోపేత మవుతోందని,బహుజన యువత మార్పు కోసం బిఎస్పీ వైపు చూస్తున్నారని రవి కుమార్ దొర అన్నారు.డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్య మంత్రి కాబోతున్నారనడానికి ఇది సంకేమని ఇంత పెద్ద సంఖ్యలో కుటుంబాలు పార్టీ లో చేరడం భద్రాచలం నియోజకవర్గం బిఎస్పీ ఖాతా లోని వస్తుందని అనడానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమం లో పి జస్వంత్, పి సర్వీస్, పి రమేష్, పి రాంప్రసాద్, ఎస్ మనోజ్, వి సాంబ, డి బాలు,జి బిక్షం,పి రవి,పి నాగభూషణం, జి సంతోష్, పి ప్రదీప్, బి ప్రవీణ్, తదితరులు యువ నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి, జిల్లా కార్యదర్శి ఇల్లందుల శేష అవతారం, నియోజకవర్గ ఇన్చార్జి సోడే వీరస్వామి, నియోజకవర్గ కోశాధికారి కొప్పుల రాంరాంబాబు, చర్ల మండల అధ్యక్షులు కూరపాటి వీర్రాజు కొప్పుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా

**మూడవసారి ఆశీర్వదించండి**
**ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

**ఆర్మూర్ - విశాలభారతి :** ఆర్మూర్ పట్టణంలోని 13 వ వార్డు అరుంధతి నగర్ కాలనీకి చెందిన 500 మందికి పైగా కాలనీవాసులు, యువకులు,మహిళలు శనివారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ ఆయన గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానని మూడవసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ ఎన్నికలతో కాంగ్రెస్, బీజేపీలు క్లోజ్ అని వ్యాఖ్యానించారు.ప్రజల కోసం 24 గంటలూ జీతగాడిలా పని చేస్తున్న.ఆర్మూర్ ను అభివృద్ధి, సంక్షేమ నియోజకవర్గంగా తీర్చిదిద్దా. కేసీఆర్ పాలన దేశానికే తలమానికం.అభివృద్ధి, సంక్షేమం చూసి సకల జనులు బీఆర్ఎస్ పక్షమే. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు దమ్ముంటే ఆర్మూర్ అభివృద్ధి పై చర్చకురావాలని అన్నారు

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పండిత్ వినితా పవన్,వైస్ ఛైర్మన్ మున్నుభాయి,కౌన్సిలర్లు భారతి భుషణ్,సుజాత రమేష్,రవి గౌడ్,ఆకుల రాము మరియు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పూజ నరేంధర్,సీనియర్ నాయకులు పండిత్ పవన్,అంజాగౌడ్,జి.జి రామ్,మున్సిపల్ కమీషనర్ అధికారులు,స్థానిక ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

# టీఎస్‌పీఎస్సీ కేసీఆర్, కేటీఆర్ జేబు సంస్థ

- కొలువులు అమ్ముకోవడమే వారి టార్గెట్
- వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల



**హైదరాబాద్ - విశాలభారతి :** సీఎం కేసీఆర్ పై వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం కేసీఆర్, ఆయన కొడుకు (మంత్రి కేటీఆర్)కు కొలువులు అమ్ముకోవడమే టార్గెట్ పెట్టుకున్నారని, అందుకే టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసును సిట్‌కు అప్పగించారని షర్మిల శనివారం ట్విట్టర్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. టీఎస్పీఎస్సీ కేసీఆర్, కేటీఆర్ జేబు సంస్థ అని దీని ద్వారా మరోసారి తేలిపోయిందన్నారు. అయినవాళ్లకు పదవులు కట్టబెట్టి, కొలువులు అమ్ముకోవడమే తండ్రీకొడుకుల టార్గెట్ అని మండిపడ్డారు. టీఎస్పీఎస్సీ అంటే చట్టబద్ధ సంస్థ అని చెప్పే చిన్నదొర చట్టానికి విరుద్ధంగా పదవులు ఎందుకు కట్టబెట్టినట్టని ప్రశ్నించారు. నిరుద్యోగుల ప్రాణాలు పోతున్నా, అర్హత, సామర్థ్యం లేని వ్యక్తులను సభ్యులుగా ఎందుకు నియమించినట్టని షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. సిట్ రెండు నెలలుగా దర్యాప్తు పేరుతో ఊగిసలాడుతోందని మండిపడ్డారు. సభ్యుల నియామకం అక్రమమని హైకోర్టు చెప్పే దాకా ఎందుకు తేల్చలేదకపోయారని ఆమె ప్రశ్నించారు. దొంగలకే తాళాలు ఇచ్చినట్టు మళ్లీ కొలువులు అమ్ముకోవడమే కేసీఆర్, కేటీఆర్ లక్ష్యమన్నారు. అందుకే సీబీఐ దర్యాప్తు కోరకుండా సిట్‌తో అంతా సెట్ చేస్తోందని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను, కేటీఆర్‌ను విచారణ చేస్తేనే అసలు నిజాలు బయటపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రశ్న పత్రాల కుంభకోణంలో ఇప్పటి వరకు అసలు దొంగలను పట్టుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా కేసీఆర్, కేటీఆర్ యువతకు క్షమాపణ చెప్పి బిశ్వాల్ కమిటీ సూచించిన ప్రకారం 1.91 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీచేయాలని షర్మిల డిమాండ్ చేసింది.

## ఘనంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు



**మోతె - విశాలభారతి :** టిపిసిసి ఉపాధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పుట్టిన రోజు వేడుకలను గునగంటి నాగరాజు గౌడ్ కోదాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువ కప్పి బొకే తో సత్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోతె మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి , బాలు రెడ్డి ,సతీష్ బాబు ,సైదులు ,రాజు ,సైదులు ,అవిలయ్య, కొమరయ్య నియోజకవర్గ ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్, ఎన్.యస్.యూ.ఐ, మోతె మండలం కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జి అర్వపల్లిగణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఉత్తమ్ పద్మావతి జన్మదిన వేడుకలు**

**మునగాల - విశాలభారతి :**కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పుట్టిన రోజు వేడుకలు మునగాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మొత్తం పద్మావతి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాసర్ల కోటేశ్వర రావు, వైస్ ఎంపీపీ పోలిశెట్టి బుచ్చి పాపయ్య, విలాస కవి రామరాజు, కాలే సామ్యూల్, ఎల్ ఈదారావు, రషీద్, పోలంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, వీరబాబు, హరిబాబు, కాసర్ల వెంకట్, శ్రీనివాస్ గౌడ్, పసుపులేటి గోపి, చిన్న, పి కిరణ్, వెంకటరమణ పాల్గొన్నారు.




## నీట్ పై ఉచిత అవగాహన తరగతులు.

**ముషీరాబాద్ - విశాలభారతి:** ప్రతి ఏటా జాతీయస్థాయిలో నిర్వహించే నీటి పరీక్షల్లో తొలి ప్రయత్నంలోనే ఎలా విజయం సాధించాలన్న అంశంపై జూన్ 23, 24, 25 తేదీల్లో మూడు రోజులపాటు ఉచిత అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని మెటా మైండ్ నీట్ అకాడమీ పేర్కొంది. ప్రత్యేకంగా యువతల కోసం ఉచిత హాస్టల్ వసతి తో పాటు నీట్ సాధనలో ఎదురయ్యే సవాళ్లు మోటార్ షిప్, టెస్ట్ సిరీస్ తదితర నూతన ప్రిపరేషన్ విధానం ద్వారా విజయం ఎలా సాధించాలో వివరిస్తామని తెలిపింది. సీనియర్ అధ్యాపకులు నిపుణులు పాల్గొననున్న ఈ సదస్సులో విలువైన సూచనలు సలహాలు ఇస్తారని రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన బాలబాలికలకు ఈ ఉచిత సదస్సును ఉపయోగించుకోవాలని కోరింది. మరిన్ని వివరాలకు మెటా మైండ్ నీట్ అకాడమీ దోమలగూడ లోని 8522958575/7032264910 మరిన్ని వివరాలకు సంప్రదించాలని కోరింది.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే

**కోదాడ - విశాలభారతి:** కోదాడ పట్టణం తమ్మర బండపాలెం చెందిన షేక్ అజీద్, హమీద్, సమీర్ లు గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడినారు. శనివారం కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు. వారికి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మరికొంత సాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కోదాటి కృష్ణయ్య, కనగాల శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు కనకయ్య, కొడాటి వెంకటేశ్వర్లు, షేక్ బడే మియా, గోరె, వెంకటనారాయణ, జీలిల్, యూత్ అధ్యక్షులు ఆలూరు వెంకట్, వెంకటేశ్వర్లు, చారి పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ కాలేజీలో దశాబ్ది ఉత్సవాల సదస్సు.

**ఓయూ - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. పదేళ్లలో తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధి మేనేజ్ మెంట్ దృక్కోణం అనే అంశంపై సదస్సు జరిగింది. తెలంగాణ పర్యాటక శాఖ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ కె. అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జరిగిన పర్యాటక అభివృద్ధిని వివరించి చెప్పారు. హైదరాబాద్ సహా ఆయా జిల్లాల్లో ఉన్న పర్యాటక స్థలాల అభివృద్ధి, వసతులను వివరించారు. టూరిజం విభాగం నిర్మించిన పలు డాక్యుమెంటరీలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. పర్యాటక రంగంలో తెలంగాణ ప్రగతిని ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీరాములు, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, విభాగాధిపతి ప్రొఫెసర్ డి. చెన్నప్ప కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పనులు తనిఖీ

**దేవరుప్పల - విశాల భారతి:** దేవరుప్పుల మండలం, మన్ పహాడు గ్రామంలో ఉపాధి హామీ పనులను ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందే యాకయ్య , గ్రామ సర్పంచ్ వర్రె మధు సమక్షంలో తనిఖి చేశారు. అన్ని మస్టర్లనువెరిఫికేషన్ చేశారు కూలీలను, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికీ కూలీలకు గడ్డపారలు పారలు, నెట్, మీఅవసరాలకు గౌరవ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇస్తానని హామీ ఇవ్వడం జరుగుతుందనీ అన్నారు.పని చాలా బాగా కష్టపడి పని చేస్తున్నారనీ..ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయాన్నే వచ్చి ఎక్కువ పని గంటలు పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ పీ ఓ కమ్మగానీ శ్రీనీవాస్, టి ఏ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ యాకయ్య, గ్రామస్తులు,పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ లీకేజీలు కథనంపై స్పందించిన అధికారులు

- విశాలభారతి కథనానికి స్పందించిన మిషన్ భగీరథ అధికారులు

**చిట్యాల - విశాలభారతి** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మిషన్ భగీరథ లీకేజీలు అనే శీర్షికన విశాల భారతి దినపత్రిక లో 15వ తేది గురువారం రోజున వచ్చిన కథనానికి మిషన్ భగీరథ అధికారులు స్పందించారు. ఈ కథనం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో సదరు మండల స్థాయి అధికారులను లీకేజీకి మరమత్తులు చేయాలని ఆదేశించడంతో రెండు రోజుల్లో పనులు పూర్తి చేయించారు. రెండు నెలల నుండి లీకేజీ గురించి అధికారులకు మొరపెట్టుకుంటున్న స్పందించలేదని విశాలభారతి దినపత్రిక ప్రతినిధి లీకేజీ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కారమైందని నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.









# బిర్యాణి లవర్స్‌కు బంపర్ ఆఫర్

- రూ. 1 రూపాయి నోటుకే బిర్యాణి
- సోషల్ మీడియాలో వైరల్




**విశాల భారతి స్టేట్ బ్యూరో :** కరీంనగర్‌లో ఓ బిర్యాణి సెంటర్ నిర్వాహకులు చేసిన వినూత్న ప్రచారం నెట్టింట వైరల్ అవుతోంది. ఇటీవల కొత్తగా ప్రారంభించిన బిర్యాని సెంటర్‌లో ఒక్క రూపాయి నోట్‌తో రండి బిర్యానీ తీసుకెళ్లండి అంటూ ఒక ప్రత్యేక ఆఫర్ పెట్టారు. అయితే ఈ రోజుల్లో ఒక్క రూపాయి నోటు ఎక్కువగా చలామణిలో లేదు అని భావించిన నిర్వాహకులకు చుక్కెదురైంది. బిర్యానీ సెంటర్ నిర్వాహకుల ప్రకటన నిమిషాలలో దావాణంలా వ్యాపించడంతో ప్రజలు పెద్ద ఎత్తున రూపాయి నోట్లతో బిర్యాని సెంటర్ ముందు బారులు తీరారు. ఊహించని హఠాత్పరిణామంతో బిర్యానీ సెంటర్ నిర్వాహకులు ఖంగు తిన్నారు. ఇది ఇలా ఉండగా ప్రజలు బిర్యాని సెంటర్ కు పెద్ద ఎత్తున క్యూ కట్టడంతో పరిసర ప్రాంతంలో నిలిపిన వాహనాలకు పోలీసులు చాలాన్ లు విధించారు

# ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులపై పెట్టిన ఉపా, రాజద్రోహం కేసులను ఎత్తివేయాలి.

**హైదరాబాద్ - విశాలభారతి :** ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులపై పెట్టిన ఉపా, రాజ ద్రోహం కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నిరసన తెలియజేశారు.బ్రిటిష్ కాలంలో తెచ్చిన ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య జెవి చలపతిరావు లు మాట్లాడుతూ...రాజద్రోహం, ఉపా చట్టాలను నేటికీ కొనసాగించడం సిగ్గుచేటు అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ హక్కుల ఉద్యమంలో పనిచేస్తున్నారని, ప్రజల వైపు ఉండి మాట్లాడడం ప్రశ్నించడం తట్టుకోలేని రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తప్పుడు కేసులను బనాయించిందని అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ పై పెట్టిన కేసుతో రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ చర్యలు పరాకాష్టకు చేరినవన్నారు. అంతేకాకుండా ప్రజా ఉద్యమాలలో పౌర ప్రజాస్వామ్యకు హక్కుల కోసం పనిచేస్తున్న 152 మందిని ఈ కేసులో ఇరికించడం శోచనీయమన్నారు. అక్రమ అరెస్టులు జైలతో ప్రజా ఉద్యమాలను కెసిఆర్ ప్రభుత్వం నియంత్రించలేవని, అంతకు అంతా ఉద్యమాలు ఉవ్వెత్తున లేస్తాయని అన్నారు.వెంటనే ఈ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.

# సింగరేణి బదిలీ అధికారికి ఆత్మీయ సత్కారం



**మణుగూరు - విశాలభారతి :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా గనులలో వివిధ హోదాలలో దీర్ఘకాలంగా పనిచేసి ఏరియా ఎస్ఓటుజిఎం గా కూడా పనిచేసి కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయానికి బదిలీపై వెళుతున్న ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి లలిత్ కుమార్ గారికి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు శనివారం సాయంత్రం పుష్పగుచ్చం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏరియా గుర్తింపు సంఘం నాయకులు వి ప్రభాకర్ రావు, ఐ ఎఫ్ టి యు నాయకులు నా సర్ పాషా లు మాట్లాడారు సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకతలలో సంస్థ పట్ల అంకిత భావంతో పాటు సింగరేణి ఉద్యోగుల తో పాటు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంలో, సింగరేణి నిర్వాసిత ప్రభావిత సమీప గ్రామాల ప్రజలతో చక్కని సంబంధాలు కలిగి ఉండటమే కాకుండా అందరితో ఎంత మర్యాదగా నడుచుకోవడం చిరునవ్వుతో పలకరించటం తోపాటు లలిత్ కుమార్ గారు వారి సతీమణి అనిత గార్ల దంపతులు తమ సహోద్యోగుల, వారి సతీమణుల సహకారంతో సమీప గ్రామాల్లో వృద్ధాశ్రమాలు అనాధ శరణాలయాలు చెవిటిమూగ పాఠశాలలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఈ ప్రాంత సింగరేణి ఉద్యోగులలో ప్రజలలో చెరగని ముద్ర వేశారని ప్రశంసల వర్షం కురిపించారు, ఉద్యోగపర్వంలో బదిలీలు మజిలీలు సర్వసాధారణమని ఇంకా ఎంతో ఉద్యోగోన్నతి సాధించాలని వారు ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో నాయకులు ఏ మంగి లాల్, కాంతారావు , ఎండి అమిరుద్దీన్,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు నరసింహారావు, కిరణ్,బుర్ర బి పద్మ కుమారి, రాజేశ్వరి, డి వెంకట లక్ష్మి ,ఆర్ లక్ష్మి, నారాయణమ్మ ,వీరకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న కారు.. రోడ్డు ప్రమాదంలో నవ వధువు మృతి

రోడ్డుప్రమాదంలో కొత్తగా పెళ్లైన అమ్మాయి చనిపోయిన ఘటన ఇవ్వాల (శనివారం) రాత్రి ఖమ్మం జిల్లాలో జరిగింది. మధిర రాయపట్నం గ్రామాల మధ్య ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఖమ్మం సిటీ టేకులపల్లికి చెందిన ఓ యువతి బంధువుల ఊరికి వెళ్లింది. నందిగామ మండలం కొంతమత్కూరుకు వచ్చి అక్కడి నుంచి ద్విచక్ర వాహనంపై భర్తతో కలిసి మధిరకు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.రోడ్డుప్రమాదంలో కొత్తగా పెళ్లైన అమ్మాయి చనిపోయిన ఘటన ఇవ్వాల (శనివారం) రాత్రి ఖమ్మం జిల్లాలో జరిగింది. మధిర రాయపట్నం గ్రామాల మధ్య ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఖమ్మం సిటీ టేకులపల్లికి చెందిన ఓ యువతి బంధువుల ఊరికి వెళ్లింది.



# దీనావస్థలో విద్యా వ్యవస్థ

**పినపాక - విశాలభారతి :** పాఠశాలలు ప్రారంభమై వారం గడుస్తున్న పాఠశాలల్లో పరిసరాలు , బిల్డింగులు దీనావస్థలో దర్శనమిస్తున్నాయి. పేరుకే ప్రభుత్వం మన ఊరు మన బడి పథకంతో వేల కోట్ల రూపాయలను కేటాయించి అధికార పార్టీ నాయకుల జేబులు నింపుతోంది తప్ప స్కూల్ ను బాగు చేసిన పరిస్థితి కనిపించడం లేదు. పినపాక మండలం లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ దీన పరిస్థితికి అద్దం పడుతున్నాయి. మండలంలోని నాలుగు జిల్లా పరిషత్ పాఠశాలలు, మూడు ఎయిడేడ్ స్కూల్స్, 45 ప్రాథమిక పాఠశాలలున్నాయి. ఇటీవల మనఊరు మనబడి పథకం కింద పాఠశాలలను తీర్చిదిద్దినప్పటికీ అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు నిర్వహించి తమ చేతులు దులుపుకున్నారు. జేబులు నింపుకున్నారు. పాఠశాలకు విడుదల అయిన నిధులకు, చేసిన పనులకు పొంతనే లేదని తల్లిదండ్రులు గ్రామస్తులు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్లు ఏకమై ప్రజాధనాన్ని అడ్డంగా దోచుకుంటున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది. జిల్లా విద్యా శాఖాధికారులు, జిల్లా కలెక్టర్ ఈ దోపిడీ తతగం, నాసిరకంగా నిర్వహించిన మన ఊరు మనబడి పనులపై విచారణ చేపడితే పనుల్లో డొల్లతనం బహిర్గతం అవుతుందని ప్రజలు కోరుతున్నారు.

# నిరుపేదలకు అండగా నిలిచిన నాయకులు తాళ్లపల్లి

**మణుగూరు- విశాలభారతి :** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, రేగా కాంతారావు వెంట స్థానిక ప్రభుత్వాసుపత్రికి సందర్శించిన ఆయనకరకగూడెం మండలానికి చెందిన రోగులు ఆస్పత్రిలో చికిత్స ఇంటికి వెళ్లడానికి ప్రయాణ ఖర్చులు లేక ఇబ్బంది పడుతున్నారని స్థానికులు తెలపడంతో చలించిపోయిన ఆయన వారి ప్రయాణ ఖర్చుల కోసం రోగులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటేనే నిజమైన మానవత్వం లభిస్తుందని అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు తానెప్పుడూ ముందుంటానన్నారు. రోగులకు నగదును అందించి. నిరుపేదలకు అండగా నిలిచిన యాదగిరి గౌడ్ కు స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనందరావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల కృష్ణ, నూకారపు రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు జవిద్ పాషా, సిద్దెల తిరుమలరావు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# మేధావులపై పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలి



**మహబూబాబాద్ - విశాలభారతి :** తెలంగాణ మేధావి ప్రొఫెసర్ హరగోపాల్ తో పాటు మరో 152 మంది పై పెట్టిన అక్రమ ఉపా కేసులను తక్షణమే ఉపసంహరించాలని లంబాడా హక్కుల పోరాట సమితి ఎల్.హెచ్.పి.ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి భీమా నాయక్ ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ అనేక మంది సివిల్స్ విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు ప్రజాస్వామిక ఉద్యమాలకు పాఠాలు నేర్పుతూ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా ఉన్న ప్రొఫెసర్ హరగోపాల్ ఉపా కేసు పెట్టడడం సరైంది కాదన్నారు. వృద్ధాప్యంలో ఆయన ఏ ప్రభుత్వ సంస్థలను కూలుస్తాడని ఆయన పై ఉపా కేసులు పెట్టడడం విడ్డూరంగా ఉందన్నారు. ఎప్పుడో మావోయిస్టులతో సమావేశమైనట్లు ఆధారాలు ఉంటే అప్పుడే ఎందుకు అరెస్ట్ చేయలేదని ఉద్దేశ్యపూర్వకంగానే ప్రజాఉద్యమాలను అణిచివేసే కుట్రల్లో భాగమే ఈ ఉపా కేసులు అని వారు విమర్శించారు. తక్షణమే ఆ ఉపా కేసులు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ కేసులను ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని ఎల్.హెచ్.పి.ఎస్ కోరుతుంది.

# జర్నలిస్టులపై ఇన్నాళ్లు గా లేని ప్రేమ ఇప్పుడెందుకు



**కోదాడ - విశాలభారతి :** ఎన్నికల ముందు కోదాడ నియోజకవర్గ జర్నలిస్ట్ లను ఇండ్ల పట్టాల పేరుతో కోదాడ ఎమ్మెల్యే మలయ్య యాదవ్ మోసం చేస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ కోదాడ నియోజకవర్గం ఇంచార్జి పిలుట్ల శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే అయినా మీకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మనస్సు ఉంటే మంచి ఏరియాలో ప్రభుత్వ భూములలో లేదా, కొనుగోలు చేసి ఇవ్వాలి కానీ, గత ప్రభుత్వాలు పేదలకు కేటాయించిన లక్ష్మీపురం కాలనీ స్థలాలను లాక్కొని ఇవ్వడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. జర్నలిస్ట్ మిత్రులకు లక్ష్మీపురం కాలనీలో వేర్వేరు చోట్ల మిగిలిన ప్లాట్లు ఇవ్వడం వలన వారిని గౌరవించినట్లు కాదని, వారిపై గౌరవం ఉంటే జర్నలిస్టు కాలనీ మాదిరిగా ఏర్పాటు చేసుకుని గౌరవప్రదంగా ఇవ్వాలి కానీ, ఎన్నికలు సమిపిస్తున్న సమయంలో గతంలో వెరొకరికి కెటాయించిన ఇళ్ళ స్థలాల్లో వారి ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఇండ్లు కట్టుకోకపోవడంతో ఆ కారణంతో పేదల దగ్గర నుండి ఇండ్ల స్థలాలు బలవంతంగా లాక్కోవడం సమంజసం కాదన్నారు. పేదల ఇండ్ల స్థలాలు లాక్కొని, జర్నలిస్ట్ లకు ఇవ్వడం వలన, పేద ప్రజలకు, జర్నలిస్టులకు మధ్య చిచ్చు పెట్టినటు అవుతావని, ఇకనైనా ఎమ్మెల్యే నీ వైఖరి మార్చుకుంటే మంచిదని ఎమ్మెల్యేకు పిలుట్ల శ్రీనివాస్ హితువు చెప్పారు.

# పటాన్‌చెరు



## గిరిజన తండాలు ప్రగతి వికాస కేంద్రాలు

- గిరిజన తండాలు ప్రగతి వికాస కేంద్రాలు
- తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దే
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- నియోజకవర్గంలో ఘనంగా తెలంగాణ గిరిజన దినోత్సవం
- గిరిజనులతో కలిసి నృత్యం చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు-విశాలభారతి** గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపి తండాలను అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 16వ రోజున శనివారం అమీన్పూర్ మండలం ఐలాపూర్ తండాలో, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు తాండా, వెలిమెల తాండాలలో, గుమ్మడిదల మండలం కొత్తపల్లి తండా, జిన్నారం మండలం రాళ్లకత్వ తాండాలలో తెలంగాణ గిరిజన దినోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేసి అందర్నీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల మూలంగా ప్రతి గిరిజనుడు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని తెలిపారు. తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్ది పరిపాలనలోను గిరిజనులకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర రాజధాని నడిబొడ్డున గిరిజనుల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రతి తండాలో సిసి రోడ్లు, ఇంటింటికి రక్షిత మంచినీరు, వీధి దీపాలు, అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలతో తండాలు కళకళలాడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. విద్యా ఉపాధి రంగాలలో ఉన్నత స్థితికి చేరుకునేలా ప్రతి ఏటా కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు తాండాలలో సొంత నిధులతో సంత్ సేవాలాల్, భవాని మాత దేవాలయాలు నిర్మించడంతోపాటు, వారి ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా విద్యారంగంలో గిరిజనుల అవకాశాలు పెంపొందించేందుకు ప్రత్యేక గురుకుల పాఠశాలలు కళాశాలు ఏర్పాటుచేసి అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని తెలిపారు. గిరిజనుల వికాసానికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను నిండు మనస్సుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ మాధవి రవి, ఎంపీడీవో మల్లీశ్వర్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, రాజేష్, పాల్గొన్నారు.





## సొంత నిధులతో ఆలయం నిర్మిస్తున్న 'నీలం మధు'

- త్వరలో షిరిడీ సాయిబాబా ప్రతిష్ఠాపన మహోత్సం
- ఆలయ పనులు పరిశీలించిన నీలం మధు

**పటాన్ చెరు-విశాలభారతి** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తన సొంత నిధులతో ఆలయం నిర్మిస్తున్నారు. శనివారం ఆలయ పనులను ఆయన పరిశీలించారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని జీటీఎన్ కాలనీలో నిర్మిస్తున్న షిరిడీ సాయిబాబా ఆలయం నిర్మాణానికి 2022 ఆగష్టు 11వ తేదీన శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. దేవాలయం పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నాయి. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ షిరిడి సాయిబాబా ఆలయం పనులు త్వరగా పూర్తి చేసి ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. గ్రామ ప్రజల కోరిక మేరకు ఈ దేవాలయాన్ని తన సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. నియోజవర్గ పరిధిలో ఇప్పటికే అనేక దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించినట్లు, భవిష్యత్తులో కూడా దేవాలయాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పండుగలకు, ఉత్సవాలకు పెద్దపీట వేసి ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంచేలా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆదర్శంగా తీసుకుని దేవాలయాల నిర్మాణాలకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీ, సుధాకర్, గౌరి శంకర్, నరేష్, ప్రశాంత్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'మహాజన్ సంపర్క్ అభియాన్' సభ

- ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి పురోషత్తం
- బీజేపి నేత గడీల శ్రీకాంత్ గౌడ్

**పటాన్ చెరు-విశాలభారతి** బీజేపి అధ్వర్యంలో ఆదివారం పటాన్ చెరు పట్టణంలో మహాజన్ సంపర్క్ అభియాన్ సభ నిర్వహిస్తున్నట్టు బీజేపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల రానున్నారు అని ఆయన తెలిపారు.మహా జన సంపర్క్ అభియాన్ ద్వారా నరేంద్ర మోడీ 9 ఏళ్ల సుపరిపాలన విజయాలను ఇంటింటికీ చేరవేసేందుకు బిజెపి దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని జూన్ నెలాఖరు వరకు అనేక కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు. పటాన్ చెరులో జరిగే సభకు బీజేపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, భారతీయ జనతాపార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ హాజరై సభను విజయవంతం చేయాలని శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు.



ప్రస్తుతం కనిపిస్తున్న అండర్ పాస్ బ్రిడ్జిలు, స్కై వేలు, హైరైజ్ బిల్డింగులు, లగ్జరీ అపార్టుమెంట్లు, విశాలమైన రోడ్లతో హైదరాబాద్ నగరం మరో ఐదేళ్లలో అబ్బురపడేలా మారిపోనుంది. సిటీకి ఆర్థిక పరిపుష్టినిచ్చేలా నలువైపులా విస్తరిస్తున్న విస్తరిస్తున్న జీనోమ్ వ్యాలీ, హార్డ్ వేర్ పార్క్, ఈవీ పార్క్, నిమ్జ్, ఫార్మా సిటీ వంటి ఎకనామికల్ గ్రోత్ ఫ్యాక్టర్లతో ఇప్పుడున్న హైదరాబాద్ ఊహకందని రీతిలో రూపాంతరం చెందనుంది. ప్లానింగ్ ప్రకారం ఇవన్నీ కూడా పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చాయంటే దేశంలో ఏ నగరానికి లేనంత బలమైన ఆర్థిక శక్తిగా, విశ్వనగర ఖ్యాతిని హైదరాబాద్ నగరం నిస్సందేహంగా సొంతం చేసుకుంటుంది. కానీ ఇవన్నీ నిబద్ధతతో పూర్తి చేసే ప్రభుత్వం, ప్రస్తుతం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ పాలసీలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తేనే సాధ్యమవుతాయి. వీటితోనే హైదరాబాద్ నగర రియల్ ఎస్టేట్ రంగం మరింత ప్రభావితం అవుతుందంటున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజ సంస్థ సుచిరిండియా సీఈవో అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లయన్ డా. వై. కిరణ్ విశాలభారతితో చెప్పిన విషయాల సమాహారంతో ఈ వారం రియల్ టాక్.



## మరో ఐదేళ్లలో అబ్బురపడేలా

# హైదరాబాద్ మహానగరం

### ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి ఊహించిన దాని కంటే స్వల్పమే

### ప్రణాళికబద్ధమైన నిర్ణయాలతోనే విశ్వనగర ఖ్యాతి

### ఎకనామిక్ గ్రోత్ ఫ్యాక్టర్ల ఏర్పాటుతో సిటీ రియల్ బూస్టప్

### వచ్చే 25ఏళ్ల వరకు రియల్ ఎస్టేట్ సిటీకి ఢోకా లేదు



విశ్వనగరం వైపు వడివడిగా అడుగులు వేస్తున్న హైదరాబాద్ మరో ఐదేళ్ల ఊహాకందని రీతిలో అభివృద్ధి చెందనుంది. ఇప్పటికే దేశంలోనే అత్యుత్తమ నివాస యోగ్యమైన నగరంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించింది. ఇదంతా ఓవర్ నైట్‌లో చేసిన ఏదో ఒక ప్రభుత్వం చేసిన కనికట్టు కాదు ఇదీ. గత కొంత కాలంగా హైదరాబాద్ అభివృద్ధిలో జరుగుతున్న పురోగతితోనే సాధ్యమైంది. చంద్రబాబు హయాంలో హైదరాబాద్ నగరంలో ఐటీ సేవలను విస్తరించాలనే లక్ష్యంతో హైటెక్ సిటీ నిర్మాణం, సిటీ చుట్టూరా ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. ఆ తర్వాత వచ్చిన వైఎస్ఆర్ హైదరాబాద్ పురోగతికి ఇబ్బంది లేకుండా ఓఆర్ఆర్ తీసుకువచ్చారు. అలా తెలంగాణ ఏర్పాటు తర్వాత హైదరాబాద్ అభివృద్ధికి మరింత చిత్తశుద్ధితో ప్రణాళికలను అమలు చేయడంతో పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతోపాటు రియల్ ఎస్టేట్ రంగం బాగుపడింది.

**ఊహకందని రీతిలో హైదరాబాద్ గ్రోత్...**

గడిచిన ఐదారేళ్లుగా నగరంలో అందుబాటులోకి వస్తున్న అండర్ పాస్ రోడ్లు, స్కై వే మార్గాలు, మెట్రో విస్తరణ, ఓఆర్ఆర్ వెంబడి విస్తరిస్తున్న కొత్త నగరాలు, మెరుగుపడుతున్న మౌలిక వసతులతో రానున్న రోజుల్లో ఊహకందని రీతిలో హైదరాబాద్ వృద్ధి చెందుతుంది. ప్రస్తుతం చూస్తున్న దాని కంటే 95శాతం నూతనంగా జరిగే అభివృద్ధి నగర రూపురేఖలనే మార్చివేస్తాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగపడటంతో పాటు, అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులకు వేదికగా మారుతుంది. కానీ ఇదంతా కూడా నిరంతరం సాగే ప్రక్రియ కావడంతో.. ప్రస్తుతం ఉన్న జోరును కొనసాగించి మరింత వేగంగా ప్రణాళికలను అమలు చేసినప్పుడే సాధ్యపడుతోంది. రానున్న రోజుల్లో సిటీ చుట్టూరా శాటిలైట్ టౌన్ షిప్పుల ట్రెండ్, నిర్మాణ దశలో ఉన్న రీజనల్ రింగు రోడ్డు, ఓఆర్ఆర్ అవతల విస్తరిస్తున్న ఇండస్ట్రియల్ క్లస్టర్లతో ఫైనాన్షియల్‌గా హైదరాబాద్ దేశంలోని అన్ని మెట్రో నగరాల కంటే ధీటుగా నిలబడుతుంది.

**ఓఆర్ఆర్ వెంబడి వందల కొద్ది స్కైస్క్రాపర్లు...**

ఏ నగరానికైనా రియల్ ఎస్టేట్ రంగం స్థితిగతులే పురోగతిని ప్రభావితం చేస్తాయి. అందుకు హైదరాబాద్ కూడా అతీతమేమి కాదు. ఎన్ని మౌలిక వసతులు, మరెన్నో ఆర్థిక వనరులు, కోట్ల పెట్టుబడులన్నీ కూడా రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రేరేపించేవి. అలా మార్పులు చోటు చేసుకుంటున్న క్రమంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ స్వరూపం కూడా కొత్త రూపాన్ని దాల్చుకుంటున్నది. ఇటీవల కాలంలో పదుల సంఖ్యలో హైరైజ్ ప్రాజెక్టులు వస్తున్నాయి. కానీ పెరుగుతున్న జనాభా, మారుతున్న జనాల అభిరుచికి అనుగుణంగా ఓఆర్ఆర్ వెంబడి వందల సంఖ్యల్లో స్కై స్క్రాపర్లు వస్తాయి. అలాంటి అవకాశాలను అందిపుచ్చుకునేలా సుచిరిండియా కూడా ప్రణాళికలతో సిద్ధంగానే ఉంది. ఎన్నికలు ముగియగానే కొత్తగా హైరైజ్ ప్రాజెక్టులను ప్రారంభించడానికి సుచిరిండియాతోపాటు ఎన్నో కంపెనీలూ ఎదురుచూస్తున్నాయి.

**మారిన అభిరుచి...**

పుష్కళమైన ఉద్యోగ అవకాశాలు, మెరుగైన జీవన సౌకర్యాలు, ఆర్థిక స్థోమతల్లో ఉండే వ్యత్యాసాలు తగ్గిపోయి నగర ప్రజల జీవన, నివాస విధివిధానాల్లో వినూత్న మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దీంతో పరోక్షంగా రియల్ ఎస్టేట్ రంగంపై ఆ ప్రభావం పడుతోంది. ఒకప్పుడు సింగిల్, డబుల్ బెడ్రూం ఇళ్లు ఉంటే సరిపోతుందని అనుకునే సాధారణ, ఎగువ మధ్యతరగతి వర్గాలు కూడా సకల సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతుల కోసం చూస్తున్నాయి. దీనికి తోడు న్యూక్లియర్ ఫ్యామిలీ కల్చర్ పెరగడంతో సొంతింటి నిర్మాణంలోనూ మార్పులు వస్తున్నాయి. అలా వచ్చిన మార్పులతో బిల్డర్లను ఓఆర్ఆర్ దాటి కూడా కొత్త ప్రాజెక్టులను చేపట్టేలా చేస్తోంది. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఫార్మా సిటీ నుంచి శంషాబాద్ వరకు కనిపించే ఓపెన్ ప్లాట్ ప్రాజెక్టులన్నీ విల్లాలుగా అప్ గ్రేడ్ అవుతున్నాయి. ఫార్మా సిటీ సమీపంలో కేవలం సుచిరిండియా విల్లా ప్రాజెక్టు మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు నెలకొక విల్లా ప్రాజెక్టు ఆ పరిసరాల్లో మార్కెట్‌లోకి వస్తున్నది. అలా సిటీ చుట్టూరా లగ్జరీయస్, మోడ్రన్ ఆర్కిటెక్చర్ నిర్మాణాలు, అడ్వాన్స్డ్ ఇంటీరియర్‌తో నిర్మాణ శైలి కొంగొత్త రీతిలో అభివృద్ధి చెందుతోంది.

**ఆందోళన కలిగిస్తున్న జీవో నెం. 111**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జీవో నెం. 111ను ఎత్తివేయడం కొంత ఆందోళన కలిగించే విషయమే. ముఖ్యంగా పర్యావరణపరంగా ఎదురయ్యే ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉండేది. ఎందుకంటే 650 చ. కిలోమీటర్ల విస్తీర్ణంలో లక్షల ఎకరాల భూములలో రియల్ కార్యాకలాపాలు జరిగే అవకాశం ఉంటుంది. దీంతో పర్యావరణంపై ప్రభావం చూపడమే కాకుండా రియల్ వ్యాపారానికి కూడా కొంత ప్రతికూలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. కానీ జీవో నెం. 111 పరిధిలో ప్రణాళికబద్ధమైన నిర్ణయాలను అమలు చేయకపోతే గనుక జరిగే పరిణామాలు మాత్రం తీవ్రంగా ఉంటాయి.

**అధునిక నిర్మాణ శైలికి నిలువుటద్దం... ద టేల్స్ ఆఫ్ గ్రీక్**

ఇటీవల కాలంలో కస్టమర్లు నాణ్యత ప్రమాణాలతోపాటు వినూత్నంగా కనిపించే నిర్మాణ శైలిని కోరుకుంటున్నారు. ఉండేది చిన్న ప్లాటు అయినా, విలాసవంతమైన భవనమైనా డెఫరెంట్ లుక్‌తో ఉండే ఆర్కిటెక్ ఉండాల్సిందే. అలాంటి వాటికి సంపన్న వర్గాలతోపాటు సాధారణ, ఎగువ మధ్యతరగతి వర్గాలు కూడా ఆసక్తి చూపుతున్నాయి. అలా ఆఫర్డబుల్ రేంజ్‌లో వస్తున్న తొలి లగ్జీరియస్, మోడ్రన్ నిర్మాణ శైలి, డిఫరెంట్ ఆర్కిటెక్ట్‌తోపాటు ఇంటర్నల్ బిజినెస్ లాంజ్, కమర్షియల్ స్పేస్ సౌకర్యంతోపాటు, సీనియర్ సిటీజన్లకు వీలుగా ఉండేలా ఇంటర్నరల్ సీట్ ఆవుట్‌తో శంషాబాద్‌కు సమీపంలోని శాతంరాయిలో నిర్మిస్తున్న ప్రాజెక్టు ద టేల్స్ ఆఫ్ గ్రీక్. ఆఫర్డబుల్ ధరల్లో ఆధునిక వసతులను అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టాం. పేరుకు తగినట్లుగా గ్రీక్ ఆర్కిటెక్చర్ శైలిలో, చూడగానే రాజసం ఉట్టిపడేలా శరవేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

suchirindia
Come.. Live The Future.



## 25ఏళ్ల వరకు ఇదే జోరు...

వచ్చే 25 ఏళ్ల వరకు హైదరాబాద్ నగరంతోపాటు రియల్ ఎస్టేట్ రంగానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఏ రంగంలోనైనా ఒడిదొడుకులు సర్వసాధారణమే. అలాంటి పరిస్థితులు నగర రియల్ ఎస్టేట్ రంగానికి వచ్చినా... చాలా స్వల్ప కాలం వరకే ఆ ప్రభావం ఉంటుంది. అలాంటి పరిస్థితులు ఎదురైనా ఇతర నగరాల్లో మార్కెట్ కుప్పకూలినట్లుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ పడిపోయే ఆస్కారం లేదు. ఎందుకంటే హైదరాబాద్ కేంద్రంగా విస్తరిస్తున్న వైవిధ్యమైన ఇండస్ట్రియల్ విధానాలు పుష్కళమైన ఆర్థికమైన వనరులను సమకూర్చుతున్నాయి. ముఖ్యంగా ఫార్మా, ఐటీ, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రికల్, హార్డ్ వేర్, మానుఫ్యాక్చరింగ్ వంటి విభిన్నమైన రంగాల అభివృద్ధి మార్కెట్‌ను ఎల్లప్పుడూ నడిపిస్తూనే ఉంటాయి. దీంతో మార్కెట్ దిగ్విజయంగా ముందుకు సాగుతోంది.



## ఎన్నికల తర్వాత వరుసగా సుచిరిండియా ప్రాజెక్టులు...

రాష్ట్రంలో ఎలక్షన్ మూడ్ సంతరించికున్నది. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ రంగంలో కొంత స్తబ్ధతకు ఆస్కారం ఉంటుంది. ఎన్నికలు పూర్తి కాగానే యథావిధిగా కార్యాకలాపాలు పుంజుకుంటాయి. ఈ నేపథ్యంలోనే వచ్చే ఆరు నెలల కాలంలో వరుసగా కొత్త ప్రాజెక్టులను మార్కెట్లోకి తీసుకువచ్చేందుకు సుచిరిండియా ప్లాన్ చేస్తోంది. లోకేషన్ల వారీగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, డిఫరెంట్ ఆర్కిటెక్చువల్ ప్రాజెక్టులు పైప్ లైన్‌లో ఉండగా... ఎన్నికల సంవత్సరం కావడంతో మార్కెట్‌లోకి తీసుకువచ్చేందుకు ఎదురుచూస్తున్నాం. అయితే హైదరాబాద్ నిర్మాణ రంగానికి ఏమాత్రం లోటు లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగానికి అనుబంధంగా అన్ని శాఖలను సమన్వయం చేసేలా వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే ప్రస్తుతం నిర్మాణ ఛార్జీల రూపంలో వచ్చే ఆదాయాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటే... ఒకప్పుడు ఢిల్లీ, నోయిడా, బెంగుళూరు వంటి నగరాల్లో వచ్చినటువంటి ఇన్వెంటరీ సమస్యలు ఇక్కడా కూడా వచ్చేందుకు ఆస్కారం ఉంటుంది. కాబట్టి డిమాండ్‌కు తగినట్లుగా సప్లయ్‌ను క్రమబద్ధీకరించేలా ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వగలిగితే హైదరాబాద్ నగరంలో రియల్ మార్కెట్‌లో ఇన్వెంటరీ పూర్తిగా తగ్గిపోతుంది. దీంతో నిరంతరాయంగా మార్కెట్ సాగడానికి అవకాశం ఏర్పడుతుంది.





## భారీగా వసూళ్లు రాబట్టిన ఆదిపురుష్..

# తొలి రోజు కలెక్షన్స్ ఎంతంటే..!

ముంబై: రామాయణం ఇతివృత్తంగా ప్రభాస్, క్రితి సనన్ జంటగా నటించిన ఆదిపురుష్ సినిమా భారీగా వసూళ్లు రాబట్టింది. గ్లోబల్‌గా, దేశీయంగా కలెక్షన్‌ల వర్షం కురిసింది. హిందీ వెర్షన్‌లో తొలిరోజు కలెక్షన్‌ల పరంగా చూస్తే బ్రహ్మాస్త్రను ఆదిపురుష్ దాటేసింది. అయితే షారూఖ్‌ఖాన్ 'పఠాన్', యశ్ KGF 2 సినిమాల కంటే వెనుకబడింది. ఆదిపురుష్ సినిమాకు ప్రపంచవ్యాప్తంగా తొలిరోజు రూ.140 కోట్ల కలెక్షన్‌లు వసూలైనట్టు వివిధ రిపోర్టులు స్పష్టం చేస్తున్నాయి. అందులో కేవలం భారత్‌లోనే రూ.95 కోట్ల వసూళ్లు రాబట్టినట్టు వివిధ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ట్రేడ్ నిపుణుడు రమేశ్ బాల ప్రకారం కేవలం హిందీ వెర్షన్‌లో ఆదిపురుష్ తొలిరోజు రూ.40 కోట్ల కలెక్షన్‌లు రాబట్టింది. అంటే బ్రహ్మాస్త్ర సినిమా హిందీ వెర్షన్‌కు వచ్చిన రూ.36 కోట్ల తొలిరోజు కలెక్షన్‌లను ఆదిపురుష్ బీట్ చేసింది. అయితే, షారూఖ్ ఖాన్ హీరోగా నటించిన పఠాన్ సినిమా హిందీ వెర్షన్ తొలిరోజు రూ.57 కోట్లు వసూలు చేసింది. అదేవిధంగా యశ్ నటించిన KGF 2 సినిమా రూ.54 కోట్లు రాబట్టింది. వాటితో పోల్చుకుంటే ఆదిపురుష్ హిందీ వెర్షన్ తొలిరోజు కలెక్షన్‌లు కొంచెం వెనుకబడ్డాయి.



## ఉత్కంఠ భరితంగా మామన్నమ్ సినిమా ట్రైలర్..!

మారి సెల్వరాజ్.. ఈ పేరు తమిళనాట ఒక సంచలనం. ఇప్పటివరకు చేసింది రెండు సినిమాలే అయినా.. పది సినిమాల తాలూకు గుర్తింపు తెచ్చుకున్నాడు. సమాజంలో కింది స్థాయి వాళ్లను ఎలా చూస్తారు. సమాజంలో వాళ్లకు ఎలాంటి గుర్తింపు ఉంది. అనే కోవలోనే మారి రెండు సినిమాలు తెరకెక్కించాడు. అవి రెండు తమిళంలో కోట్లు కొల్లగొట్టాయి. అంతేకాదు రాంకింగ్స్‌లో కూడా ఆ రెండు సినిమాలు టాపే. ప్రస్తుతం ఆయన మామన్నమ్ అనే పొలిటికల్ థ్రిల్లర్ చేస్తున్నాడు. ఉదయనిధి స్టాలిన్, ఫాహద్ ఫాజిల్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా మరో రెండు వారాల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో మేకర్స్ మామన్నమ్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. లెటెస్ట్‌గా రిలీజైన ట్రైలర్ ఉత్కంఠ భరితంగా సాగింది. పరియారుమ్ పెరుమాళ్, కర్ణన్ మాదిరిగానే ఈ సినిమా కూడా ఒక డార్క్ మోడ్‌లో సినిమా సాగుతున్నట్లు స్పష్టమయింది.



## పుట్టబోయే బిడ్డ కోసం అందమైన గిఫ్ట్ అందుకున్న ఉపాసన

టాలీవుడ్ స్టార్ జంట రామ్ చరణ్ - ఉపాసన దంపతులు త్వరలో తల్లిదండ్రులు కాబోతున్న విషయం తెలిసిందే. పెళ్లైన 11 ఏళ్ల తర్వాత తమ తొలి బిడ్డకు స్వాగతం పలకబోతున్నారు. ఈ జంటకు పుట్టబోయే బిడ్డ కోసం మెగా కుటుంబంతోపాటు, అభిమానులు కూడా వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. జులై నెలలో ఉపాసన డెలివరీ ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పుట్టబోయే బిడ్డ కోసం ఉపాసన అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది.

తాజాగా ఉపాసన తనకు పుట్టబోయే బిడ్డ కోసం ఓ అందమైన గిఫ్ట్ ను అందుకున్నారు. ప్రజ్వలా ఫౌండేషన్ వారు ప్రత్యేకంగా తయారు చేసిన ఉయ్యాల ను ఉపాసన-చరణ్ దంపతులకు బహుమతిగా పంపారు. ఈ విషయాన్ని ఉప్సీ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ మేరకు ఉయ్యాలను తయారు చేస్తున్న వీడియోను పంచుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. 'మీ (ప్రజ్వలా ఫౌండేషన్) నుంచి ఈ అద్భుత కానుకను అందుకోవడం ఎంతో గౌరవంగా, గర్వంగా భావిస్తున్నా. మీ చేతులతో తయారు చేసిన ఈ ఊయలకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. ఇది ధైర్యం, బలం, ఆత్మగౌరవం, ఆశకు ప్రతీక. మీరు పంపిన ఈ అద్భుత కానుక నాకు ఎంతగానో ఆనందాన్ని కలిగించింది. ఎప్పటికీ గుర్తుండిపోతుంది' అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ప్రజ్వలా ఫౌండేషన్ సెక్స్ ట్రాఫికింగ్ బాధిత మహిళలకు ఉపాధితో పాటు ఆశ్రయం కల్పిస్తున్న విషయం తెలిసిందే.



## వార్-2లో కియారా.. ఇంతకీ ఎవరి పక్కన?

రెండు నెలల కిందట ప్రకటన వచ్చిన వార్-2 గురించి ఇంకా సోషల్ మీడియాలో ఏదో ఒక టాపిక్ నడుస్తూనే ఉంది. కలలో కూడా ఊహించని కాంబినేషన్ సెట్టయ్యే సరికి అటు బాలీవుడ్ ఇటు టాలీవుడ్ రెండు ఇండస్ట్రీలలో ఒక్క సారిగా ఇదే హాట్ టాపిక్ అయిపోయింది. ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌లను ఒకే సారి స్క్రీన్‌పై చూడబోతున్నాం అనే ఫీలింగే ఒక హై ఇస్తుంది. అందులోనూ హీరోగా ఒకరు విలన్‌గా మరొకరు కనిపిస్తారనడం గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ప్రస్తుతం అయాన్ ముఖర్జీ స్క్రిప్ట్‌ను తుది దశకు మెరుగులు దిద్దుతున్నాడట. రేపో మాపో స్క్రిప్ట్‌ను ఫైనల్ చేసి మరోసారి ఆ ఇద్దరు హీరోలను కలవబోతున్నాడట. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ అప్‌డేట్ నెట్టింట నిన్నటి నుంచి తెగ హల్ చల్ చేస్తుంది. ఈ సినిమాలో బాలీవుడ్ భామ కియరా అద్వాని ఫిక్స్ అయిందని సమాచారం. అయితే ఎవరికి జోడీగా కియారా నటిస్తుందనదే క్లారిటీ రావాల్సి ఉంది. ఒకే మిషన్ మీద వ్యతిరేక దిశలో పనిచేస్తున్న ఈ ఇద్దరు హీరోలు ఆఖరికి దేశం కోసం ఒక్కటై చేతులు కలిపి దేశ ద్రోహుల అంతు చూడటమనే మేయిన్ పాయింట్‌తో ఈసినిమా తెరకెక్కనుందట. యష్ రాజ్ ఫిలింస్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది.

## విజయ్ కొత్త సినిమాకు క్రేజీ టైటిల్..

# ఆడియెన్స్ యాక్సెప్ట్ చేస్తారా?

ఐదేళ్ల కిందట వచ్చిన 'గీతా గోవిందం' సినిమా బాక్సాఫీస్ దగ్గర సృష్టించిన రికార్డులు అంతా ఇంతా కాదు. పెట్టిన బడ్జెట్‌కు పదింతలు కలెక్ట్ చేసి నిర్మాత పాలిట కామధేనువులా కాసులు వర్షం కురిపించింది. ఇప్పటికీ మీడియా బడ్జెట్ సినిమాల్లో అత్యధిక ప్రాఫిట్స్ తెచ్చిపెట్టిన సినిమాగా ఇదే ఉంది. అంతకు ముందు వచ్చిన 'అర్జున్ రెడ్డి'లో యాంగర్ మేనేజ్‌మెంట్ పాత్ర పోషించిన విజయ్.. ఉన్నట్టుండి గీతాగోవిందం కోసం ఇన్నోసెంట్ పాత్రలో కనిపించడం ప్రేక్షకులకు తెగ నచ్చేసింది. అంతేకాదండోయ్.. రష్మిక, విజయ్‌ల కెమిస్ట్రీకు కూడా పట్టం కట్టారు. ఎంతలా అంటే తిరిగి మళ్లీ 'డియర్ కామ్రేడ్' కలిసి చేసేంతలా. ఇక ఈ ఒక్క సినిమాతో పరుశురామ్ పేరు ఇండస్ట్రీలో మార్మోగిపోయింది. ఇక ప్రస్తుతం ఈ కాంబోలో మరో సినిమా తెరకెక్కుతుంది. ఇటీవలే పూజా కార్యక్రమాలు కూడా జరుపుకుంది. రేపో మాపో షూటింగ్ కూడా మొదలు కానుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమాకు ఫ్యామిలీ స్టార్ అనే పేరును పరిశీలనలో ఉంచినట్లు టాక్. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ దీనికి సంబంధించిన చర్చ మాత్రం సోషల్ మీడియాలో జరుగుతుంది. ఇక గీత గోవిందం తరహాలోనే హీరో క్యారెక్టర్ బలంగా వుంటూనే, అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగుతుందట. ఈ సినిమాలో సీతారామం బ్యూటీ మృనాళ్ థాకూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. దిల్ రాజు నిర్మిస్తున్నాడు.





## లియో మూవీ ఫస్ట్ సింగిల్

# అప్‌డేట్ వచ్చేసింది..!

లియో సినిమాపై రోజు రోజుకు అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. మాస్టర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీళ్ల కాంబోలో సినిమా తెరకెక్కడం, పైగా LCUలో భాగంగా సినిమా తెరకెక్కున్నట్లు వార్తలు రావడంతో లియోపై ఎక్కడలేని హైప్ పెరిగింది. దానికి తోడు విక్రమ్ వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత లోకేష్ తెరకెక్కిస్తున్న సినిమా ఇదే కావడంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. ఇక ఇప్పటికే రిలీజైన టీజర్ సైతం మిలియన్‌లలో వ్యూస్‌ను సాధించి.. తమిళనాట సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.

'నా రెడీ' అంటూ సాగే మాస్ బీట్‌ను జూన్ 22న విజయ్ బర్త్‌డే సందర్భంగా రిలీజ్ చేస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ మేరకు ఓ స్పెషల్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేసింది. నోట్లో సిగరెట్ పెట్టుకుని, చేతిలో గన్ కాల్చినట్లు ఉన్న స్టిల్ అదిరిపోయింది. అనిరుధ్ రవిచంద్రన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరిదశలో ఉంది. దసరాను టార్గెట్ చేస్తూ ఈ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో వీలైనంత తర్వగా షూటింగ్ పూర్తి చేసి ప్రోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీ అయిపోవాలని చిత్రబృందం ప్లాన్ చేస్తుంది. త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను సెవన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్‌పై ఎస్.లలిత్ కుమార్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.